చందా వివరాలు

	ఏజంట్లద్వారా	పోస్టుద్వారా
	9_20	9_80
3 నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటులు ముందుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. 147

విశాలాంధ్ర

705219

సంపుటి 27 సంచిక 154 | విజయవాడ 7—10—1977 శుక్రవారం | 8 పేజీలు 30 పైసలు

శ్రీ గణేష్‌రామ్స్

సాంబారుపొడి

రుచికి, కమ్మదనానికి నేడే ప్రయత్నించండి. (Regd.)

శ్రీ గణేష్‌రామ్ & కం., 46 తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు-600001.

మా ఇతర ఉత్పత్తులు: ఊరగాయవస్తువులు, చెట్నీలు, చింతకాయతొక్కు రసంపొడి, పప్పుపొడి, కరివేపాకుపొడి, పులిహోరపొడి, పీనట్ మిక్స్, అప్పళం, వప్పడం, వడలు, వడియాలు మొదలగునవి.

ప్రభుత్వ రివిజన్ పిటిషన్‌పై విచారణ బహుశా నేడే

హోంమంత్రిపై కోర్టు ధిక్కరణ కేసు దాఖలుకు శ్రీమతి ఇందిరాగాంధీ వర్గం ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబరు 6

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని డిటెన్షన్ నుండి విడుదల చేస్తూ, అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఆర్. దయాళ్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ కేంద్రప్రభుత్వం ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ బహుశా రేపు విచారణకు వస్తుందని ప్రభుత్వ తరపు న్యాయవాది నేడిక్కడ చెప్పారు.

ప్రభుత్వం ఈ రోజు తన పిటిషన్ గూర్చి ప్రస్తావించి, విషయం ప్రాధాన్యత దృష్ట్యా త్వరగా విచారణకు తీసుకోవాలని ఈ రోజు కోరుతుందని పత్రికల్లో వార్తలు వచ్చిన దృష్ట్యా కోర్టు వెలుపల పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ ఎస్. ఎన్. కక్కర్ కలకత్తా నుండి నేటి ఉదయం రావడం ఆలస్యమైనందున పిటిషన్ గూర్చి విజ్ఞప్తి చేయడంలో జాప్యం జరిగిందని ఈ కేసులో ప్రభుత్వ సీనియర్ న్యాయవాది శ్రీ పి. యన్. లేఖి చెప్పారు.

కలకత్తా నుంచి రావలసిన విమానం రద్దు అయినందున శ్రీ కక్కర్ ఆగమనం ఆలస్యమైంది.

ఈ రోజు విచారణకువచ్చే కేసుల జాబితాలో ఈ పిటీషన్ లేనందున, ఈ రోజు ఉదయం ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. వి. ఆర్. తాతాచారికి ప్రస్తావిస్తారని భావించబడింది అయితే శ్రీ కక్కర్ కోసం రాలేక పోయినందున ప్రస్తావించే అవకాశం లేకపోయింది.

శ్రీమతి గాంధీపై అభియోగాన్ని విశ్వసించడానికి సరైన ఆధారం లేదని నిర్ధారణ రావడంలో అదనపు చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీ దయాళ్ తన అధికార పరిధిని అతిక్రమించారన్నది ప్రభుత్వం వాదన

కోర్టు కార్యాలయం తెలిపిన అభ్యంతరాలన్నిటిని తొలగించి రివిజన్‌పిటిషన్‌ను తిరిగి దాఖలు చేయడం జరిగిందని శ్రీ లేఖి చెప్పారు. కాబట్టి పిటిషన్‌ను తిరిగి దాఖలు చేయలేదన్న వదంతులు పూర్తిగా నిరాధారమైనదన్నారు.

ప్రధాన పిటిషన్‌తోపాటు తీసుకోవలసిందిగా కోరుతూ, సి బి ఐ పోలీసుసూపరింటెండెంట్ శ్రీ ఎన్.సి. శర్మ అదనపు అఫిడవిట్ దాఖలు చేశారని ఆయన వెల్లడించారు.

రాజ్యాంగంలోని 227 ఆర్టికల్ క్రింద 1973 క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 397 మరియు 482 సెక్షనులను కలిపి చదువుతూ రివిజన్ పిటిషన్ దాఖలు చేయడం జరిగింది.

అన్ని న్యాయస్థానాలపై హైకోర్టుకుగల పర్యవేక్షణాధికారానికి సంబంధించినది 227 వ ఆర్టికల్.

సి. ఆర్. పి. సి. లోని 397 వ సెక్షన్ విధాన క్రమానికి సంబంధించినది. ఈకోడ్‌లోని సెక్షన్ 482 ననుసరించి ఏదైనా ఉత్తర్వును అమలులోకి తేవడానికి అవసరమని భావించిన ఉత్తర్వులు చేయడానికి లేదా న్యాయ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా, ఏదైనా కోర్టు క్రమాన్ని దుర్వినియోగం చేస్తే నిరోధించేందుకు హైకోర్టుకు అధికారాలకు సంబంధించినది ఈ సెక్షన్.

డిటెన్షన్‌కు గల ఆధారాలు గూర్చి విస్తారణకు రావడంలో శ్రీమతి గాంధీపై అభియోగాలను విశ్వసించడానికి సరైన ఆధారం లేదని "పూర్తిగా అనవసరమైన అభిప్రాయం చెప్పడంలో మేజిస్ట్రేట్ చట్ట విరుద్ధంగా, అధికార పరిధి లేకుండా వ్యవహరించారని ప్రభుత్వం తన పిటిషనులో నివేదించింది.

చట్ట ప్రకారం ఈ విషయాన్ని ముందుకు గొనిపోయేందుకు ఆదేశిస్తూ, మేజిస్ట్రేట్ ఉత్తర్వును రద్దు చేయవలసిందిగా ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది

హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ చేసిన ఒక ప్రకటనకు సంబంధించి (వారు శ్రీమతి గాంధీ తరపు న్యాయవాది) కోర్టు ధిక్కరణ దరఖాస్తుదాఖలుచేసి, ప్రధానరివిజను పిటిషను కన్నా ముందు దాన్ని విచారించాలని పట్టు బట్టనున్నట్లు గట్టి వదంతి వుందని శ్రీ లేఖి చెప్పారు. అంతకుమించి వివరాలు చెప్పడానికి ఆయన నిరాకరించారు.

షా కమిషన్ ముందు వాఙ్మూలం శ్రీమతిగాంధీకిద్రోహంచేయడంకాదు

మద్రాసులో శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా గోష్ఠి

మద్రాస్, అక్టోబరు 6

రిజర్వు బ్యాంక్ గవర్నర్‌గా శ్రీ పూరి నియామకంపై షా కమిషన ముందు తాను సాక్ష్యమివ్వటం శ్రీమతి గాంధీకి ద్రోహం చేసినట్లు కాదని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు,

ఇక్కడి గిండీలో తన నివాస గృహం వద్ద ఉదయం ఆయన హడావుడిగా పత్రికా గోష్ఠి ఏర్పాటు చేశారు,

తాను స్వచ్ఛందంగా సాక్ష్య మివ్వలేదంటూ "కొన్ని వ్యవహారాలపై సాక్ష్య మివ్వాల్సిందిగా షా కమిషన్ నాకు సమను పంపింది. సమను తిరస్కరించకుండా ఉండలేక పోయాను" అన్నారు,

నాటి ప్రధాన మంత్రికి తాను సమర్పించిన రహస్య పత్రం పై యీ సాక్ష్యమంతా ఆధారపడి ఉందనీ, ఆ పత్రం ప్రస్తుతం షా కమిషన్ అధీనంలో ఉందని తెలిపారు, కేవలం తన ప్రకటనకు అదే ప్రాతిపదిక అయిందనీ చెప్పారు,

సాక్ష్యంలో అన్నీ వాస్తవాలే చెప్పాలని వచ్చి అబద్ధాలాడితే మరో విధంగా చెప్ప గలిగి ఉండేవాడినేగదా ? అన్నారు

సాక్ష్యమిచ్చిన తర్వాత శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీబ్రహ్మానందరెడ్డి శ్రీ వై. బి. చావన్‌లను కలుసు కున్నాననీ కమిషను ముందు నేను చేసిన ప్రకటనలకు ఎవ్వరూ అభ్యంతరం తెలపలేదనీఅన్నారు

అక్టోబరు 3వ తేదీన శ్రీమతి గాంధీతో 45 నిముషాలకు పైగా చర్చించినటుపేర్కొన్నారు. "అనేక రాజకీయ వ్యవహారాలపై ఆనందదాయకమైన విస్తృత చర్చ జరిగింది. కమిషన్ ముందు నా సాక్ష్యం గురించి ఆమె ఏమీ అడగలేదు.

తన రహస్య పత్రం గురించి ప్రస్తావిస్తూ జీవితబీమా ఛైర్మన్‌గా పరిమితమైన అనుభవంతో బ్యాంకింగ్ పైనాన్సులతో ఎలాంటి సంబంధంలేని శ్రీ పూరి రిజర్వు బ్యాంకు ఛైర్మను గా పనికిరాడు. ఆ పత్రంలో రాశా నన్నారు అయితే ప్రధాని నిర్ణయం మేరకు శ్రీ పూరీ నియామకాన్ని అమలు జరిపానన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ఛైర్మన్‌గా శ్రీ పురి నియామకానికి బాధ్యత తనదేనని కమిషన్‌ముందు అంగీకరించా నన్నారు.

అందుచేత తాను కాంగ్రెసుకు ద్రోహం చేసినట్లు వచ్చిన పత్రికా వార్తలు చూసి విస్తుపోయా నన్నారు.

నా సాక్ష్యాన్ని ఆధారం చేసుకొని నా ప్రతిష్ఠను దెబ్బ తీయడానికి తమిళనాడు కాంగ్రెసు కమిటీలో కొందరు ప్రయత్నించవచ్చు. కమిషన్ ముందు నేను నిజం చెప్పాను. మొత్తం నిజం చెప్పాను, నిజం తప్పమరేదీ చెప్పలేదు" అన్నారు.

శ్రీ పూరి నియామకం తగదని చెప్పిన తర్వాత కూడా శ్రీమతి గాంధీ ఆ పనిని చేయనప్పుడు మీరు రాజీనామాచేయలేదెందుకని ? అని ప్రశ్నించగా "బహుశా అలా చేయగలిగి ఉండేవాణ్ణి. ఆ విషయం పరిశీలించాను కూడా, కానీ అలాంటి తీవ్ర చర్య తీసుకోవడానికి శ్రీమతి గాంధీ పట్ల నా వ్యక్తిగత విశ్వాసం అడ్డు వచ్చింది. ముఖ్యంగా ఆయన నియామకం ఒక ఏడాదికే పరిమితం. కనుక తీరుతెన్నులను పరిశీలించి అంతరా వేచి వచ్చా" నన్నారు.

ఇలాంటి ఆరోపణలను భరించగలిగే వక్తిత్వం తన కున్నదని శ్రీమతి గాంధీ చేసిన వ్యాఖ్య తనను ఉద్దేశించినది కాదనీ, కమిషన్ ముందు సాక్ష్య మిచ్చిన ఇతర మంత్రులపై అయి వుంటుందనీ చెప్పారు.

"నిజమైన మిత్రులెవరో, దొంగను మిత్రులెవరో – పరిస్థితులు ఆలోచనల కనుగుణంగా మారిపోయే దెవరో ఆమెకు బాగా తెలుసు. మాజీ ప్రధానిపట్ల నా వ్యక్తిగత విశ్వాసాన్ని ఎవరూ శంకించలేరు" అన్నారు,

కాంగ్రెసుకు ఇకపై కూడా సేవలు కొనసాగిస్తాననీ. కేంద్ర కార్యవర్గ ముతో గానీ తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గంలో గానీ తన స్థానాన్ని ఎ. ఐ. సి. సి. తప్ప ఎవ్వరూ మార్చ లేరనీ అన్నారు,

తం ఇల్లు సోదా చేసినట్లు అన్నా డి.యం కె పత్రిక ప్రచురించిన వార్తను విలేకరులు ప్రస్తావించగా ఇలాంటి నిరాధారమైన వార్తలను ఈ పత్రిక ఎందుకు ప్రచురిస్తుందో నాకర్థం కాదు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమములోనే కాక
అక్షరాస్యతలోకూడా ప్రథమము కావాలి!

109 వ గాంధీ జయంత్యుత్సవముల సందర్భంగా
109 వయోజన విద్యా కేంద్రములకు
7-10-1977 సా॥ 5 గంటలకు
అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో
శ్రీమతి నిర్మలా గాంధీ (మహాత్మా గాంధీజీ కోడలు)
ప్రారంభోత్సవము చేయుదురు.
విద్యా మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు
అధ్యక్షత వహిస్తారు.
జాన్ డేవిడ్ డైరెక్టరు, ఎ. యం. జి. ఇంటర్నేషనల్,
చెంజిమెన్ ఆర్గనైజరు, ఎ. వి. యం. ఎస్. టి. వి. సి.,
టి. వి. యస్. వరప్రసాద్
అధ్యక్షులు దివిసీమ వయోజన విద్యా సమితి.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం అక్టోబరు 28-31 తేదీల్లో

హైదరాబాదు, అక్టోబరు 6

రాష్ట్ర రాజకీయ పరిస్థితిని, పార్టీ కార్యకలాపాలను సమీక్షించడానికై కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర ప్రదేశ్ సమితి ఈనెల 28 వ తేదీనుండి నాలుగు రోజులపాటు హైదరాబాదులో జరుగుతుందని కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ ప్రకటించారు.

సమావేశం 28 వ తేదీ సాయంత్రము నాలుగు గంటలకు ప్రారంభమవుతుంది 31 వ తేదీ వరకు కొనసాగుతుంది

జాతీయ సమితి నిర్ణయాలపై రిపోర్టు, నిర్మాణ సమస్యలు, తదితర విషయాలు ఎజెండాలో వున్నాయి,

కార్యవర్గ సమావేశం

రాష్ట్ర పార్టీ కార్యవర్గం అక్టోబరు 26 27 తేదీలలో జరుగుతుంది, ఈ సమావేశం 26 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది.

ఖమ్మంలో ప్రజా ప్రదర్శన

జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, అక్టోబరు 6

ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, జిల్లాలో వెంటనే కరువు పనులు చేపట్టాలని కోరుతూ జిల్లా కమ్యూనిస్టుసమితి వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యాన మూడువేల మందికిపైగా ప్రదర్శనగా కలెక్టర్ కార్యాలయం వద్దకువెళ్ళి డి. ఆర్. ఓ.కు మెమొరాండం సమర్పించారు.

ప్రదర్శన జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయం "మార్క్సిస్టుభవన్" నుండి బయలుదేరి ప్రధాన వీధులగుండా కలెక్టర్ కార్యాలయంవద్దకు చేరుకుంది. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, వేరుశెనగనూనె కిలో 6 రూపాయలకు సరఫరా చెయ్యాలని నిత్యజీవితావసర వస్తువులు చౌకడిపోల ద్వారా సక్రమంగాపంపిణీచెయ్యాలని నినాదాలు చేశారు. ప్రదర్శనకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, శాసన సభ్యులు శ్రీ రజబ్ అలీ, శ్రీ పాడువల్లి పుల్లయ్య, శ్రీ వెంకటి రామకోటయ్య శ్రీ ఎం. సంగయ్య యువజన విద్యార్థి సమాఖ్యల నాయకులు నాయకత్వం వహించారు.

జిల్లాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి కరువుపనులుచేపట్టాలని,తక్కావీ రుణాలు, వసూలు బ్యాంకురుణాలు 2సంవత్సరాలపాటువాయిదా వెయ్యాలనిశిస్తురద్దుచెయ్యాలని, వ్యవసాయ కార్మికులకు వ్యక్తిగతహామీలపై రుణాలివ్వాలని, స్వేచ్ఛా వ్యాపారం వల్ల గత 6 నెలల్లో 25 శాతం ధరలు పెరిగినందున టోకు వ్యాపారాన్ని జాతీయం చెయ్యాలని, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్ఠంచెయ్యాలనిమెమొరాండంలో కోరారు.

మెమొరాండం స్వీకరించిన డి.ఆర్. ఓ. ప్రజల వద్దకు వచ్చి తప్పకుండా పై. అంశాలపై చర్య తీసుకుంటామని హామీ యిచ్చారు. జిల్లాలలోని అన్ని తాలూకా కేంద్రాల్లోను ఈ రోజు ప్రదర్శనలు జరిగాయి.

భారత ఆర్థిక వ్యవస్థలో బహుళజాతి కార్పొరేషన్‌ల చొరబాటు ప్రమాదం

40 మంది ప్రముఖ శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తల హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 6

భారతీయ ఆర్థిక వ్యవస్థలో బహుళజాతి కార్పొరేషన్లు మరింతగా చొరబడే ప్రమాదం వున్నదని యీ దృష్ట్యా స్వతంత్రంగా జాతీయాభివృద్ధి పంథాలో పయనించేందుకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని 40 మంది ప్రముఖ ఆర్థికవేత్తలు, విజ్ఞాన శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, ఇతర ప్రముఖులు నేడొక ప్రకటనలో దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

బహుళజాతి కార్పొరేషన్లు, అంతర్జాతీయ "సహాయ" సంస్థల దోపిడీని అరికట్టేందుకు ప్రస్తుత చట్టాలు సరిపోవని వారు పేర్కొన్నారు. నయావలసవాద చొరబాటుకు బహుళజాతి కార్పొరేషన్, సహాయ సంస్థలే ప్రధాన సాధనాలని వారు తెలిపారు. అన్ని వనరులపై దేశానికి సార్వభౌమాధికారం వుండేటట్లు చూసేందుకు నూతనమైన జాతీయ వ్యూహాన్ని రూపొందించవలసిన ఆవశ్యకత వున్నదని వారు తెలిపారు.

"బహుళజాతి కార్పొరేషన్లు, భారతీయాభివృద్ధి" అన్న అంశంపై గాంధీ జయంతినాడు అఖిలభారత శాంతి సంఘీభావ సంస్థ ఏర్పాటు చేసిన సదస్సులో వారు పాల్గొన్నారు. సదస్సుకు భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. సి. భట్ అధ్యక్షత వహించారు

ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన ప్రకారం నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను త్వరితంగా ఏర్పాటుచేసేందుకు భారతదేశంమరింతగా కృషిచేయాలని సదస్సు కోరింది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు వర్ధమాన దేశాలతో మరింత సన్నిహిత సహకారాన్ని, సాంకేతిక, విజ్ఞానశాస్త్ర మార్పిడులను చేసుకోవాలని సదస్సు సూచించింది.

అలాగే సోషలిస్టు ప్రపంచం తోను, యితర దేశాలలోని ప్రజాతంత్ర శక్తులతోను సన్నిహిత సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలి

వ్యవసాయంలో ఆస్తి సంబంధాలలో మౌలికమైన మార్పులపై ఆధారపడిన ప్రత్యామ్నాయ జాతీయాభివృద్ధి వ్యూహాన్ని రూపొందించాలి. యీ వ్యూహం లక్ష్యం సమగ్రమైన స్వతంత్ర జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుగా వుండాలి. అటువంటి విధానానికి కట్టుబడి వుండే వారంతా ప్రత్యేకించి మేధావులు, శాస్త్రవేత్తలు ఆర్థిక వేత్తలు. సంయుక్తంగా ఈ లక్ష్య సాధనకు దోహదం చేయాలి.

బహుళజాతి కార్పొరేషన్ల చొరబాటు ప్రమాదాన్ని ప్రజలకు తెలియ చెప్పటంతోపాటు స్వతంత్రజాతీయాభివృద్ధి పంథారూపకల్పనకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలి అని సదస్సు పిలుపిచ్చింది.

మాటలు వచ్చినా మాట్లాడుకోలేని మూగజీవులు!

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, అక్టోబరు 6

మూగజీవాలేనా ? ఒకరి భాష మరొకరు అర్థం చేసుకోలేని స్థితిలో ఎవరికైనా మూగావస్థ తప్పదు.

విశాఖ జిల్లాలో రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీతో కొత్త మంత్రి వర్గ విస్తరణలో క్యాబినెట్ హోదా మంత్రి శ్రీ కొమ్మూరు అప్పడు దొర పర్యటిస్తున్న సందర్భంలో ఒక పాత్రికేయుడు కుతూహలంగా ఆమె కొక ప్రశ్న వేశారు, మీరు శ్రీఅప్పడుదొర ఒకరితో ఒకరు ఎలా మాట్లాడు కొంటున్నారు.

జవాబు : (నవ్వుతూ) చేతులు, కళ్ళు కదుల్చుతూ, సంజ్ఞలతో అభిప్రాయాలు వ్యక్తం చేసుకొంటున్నాం.

కౌలుదారీ రక్షణ చట్టంనుండి దేవాదాయభూములనుమినహాయింపు

రాష్ట్రప్రభుత్వ యోచన : శ్రీ లక్ష్మణదాస్ వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 6

దేవాదాయ భూములను ప్రభుత్వ భూములతో పాటు, "కౌలు దారీ రక్షణ చట్ట" పరిధినుండి మినహాయించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని దేవాదాయ మంత్రి శ్రీ ఐకలావు లక్ష్మణదాసు నేడిక్కడ ప్రకటించారు.

సచివాలయంలో పత్రికా విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, 70 వేల ఎకరాలు రెండు పంటలు పండే మాగాణితోపాటు, మొత్తం 3 లక్షల 80 వేల ఎకరాల దేవాదాయ భూములు రాష్ట్రంలో వున్నాయని, వీటిపై వచ్చే ఆదాయం పెంచడానికి ప్రయత్నంలో భాగంగా పై చర్య తీసుకుంటున్నామని, శ్రీ లక్ష్మణదాసు తెలిపారు.

ఈ మొత్తం భూములు ఎవరి అధీనంలో వున్నది వివరాలు సేకరిస్తున్నామని, ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం ఎక్కువ భాగం భూస్వాముల అధీనంలోవున్నట్లు తెలుస్తోందని మంత్రి చెప్పారు.

కౌలుదారీ రక్షణ చట్టంలో ప్రభుత్వ భూములకిచ్చిన మినహాయింపులను దేవాదాయ భూములకు కూడా వర్తింపజేసి, ఆయా భూములను, దున్నుకుంటున్న పేద రైతులకు ప్రభుత్వం వాయిదా పద్ధతులలో చెల్లించుకునే విధంగా అమ్మివేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన వివరించారు. దేవాలయాలులేని గ్రామాలలో 6500 రామమందిరాలను నిర్మించటం,దేవాలయాల మరమ్మతు కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత యిస్తున్నామని ఆయన తెలిపారు.

యితర రాష్ట్రాల ముఖ్య పట్టణాలలో యాత్రా కేంద్రాలను తిరుపతి దేవస్థానం ఆధ్వర్యాన దేవాలయాలను నిర్మాణం చేపడతామని, ఇందుకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల అక్కడి ప్రజలసహకారంఅవసరమని మంత్రి చెప్పారు

ఖమ్మం సదస్సుకు 10 వేల మంది విద్యార్థి, యువజనుల సమీకరణ

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల సంయుక్తకార్యవర్గసమావేశనిర్ణయం

విజయవాడ, అక్టోబరు 6

నిరుద్యోగానికి, అధిక ధరలకు వ్యతిరేకంగా విద్యాసంస్కరణలపై విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల రాష్ట్ర సమితుల ఆధ్వర్యాన ఖమ్మంలో ఈ నెల 17 న జరిగే సదస్సుకు 10 వేల మంది విద్యార్థి, యువకులను సమీకరించాలని ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య, ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌ల సంయుక్త కార్యవర్గ సమావేశం నిర్ణయించింది,

అక్టోబరు 28 న జిల్లా కేంద్రాలలో జరిగే పికెటింగ్‌లలో రాష్ట్ర వ్యాపితంగా 600మంది కార్యకర్తలను ఆయా కేంద్రాలలో సమీకరించాలని, నవంబరు 28 న ఢిల్లీలో పార్లమెంటు వద్దకు కోటి సంతకాలతో 50,000 మంది విద్యార్థి, యువజనుల ప్రదర్శనకు రాష్ట్రంనుం కనీసం వెయ్యి మంది సమీకరించాలని సమావేశం నిర్ణయించింది,

క్యూబా రాజధాని హవానాలో జరగనున్న 11 వ ప్రపంచ విద్యార్థి యువజనోత్సవాలను పురస్కరించు కొని అంతర్జాతీయ సన్నాహకకమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో తాలూకా గ్రామస్థాయిలలో విద్యార్థి - యువజనోత్సవాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది

అభ్యుదయ భావాలు గల చరిత్ర పుస్తకాలను ఉపసంహరించటం పట్ల సమావేశం నిరసనను వ్యక్తం చేసింది, నాగార్జున యూనివర్సిటీ స్థాయి సదస్సును విజయవాడలోనూ, రాష్ట్ర స్థాయి సదస్సును హైదరాబాదులోను నిర్వహించాలని అభిప్రాయపడింది అక్టోబరు విప్లవ వార్షికోత్సవం సందర్భంగా మార్క్సిస్టు సాహిత్యాన్ని విరివిగా అమ్మాలని నిర్ణయించింది.

ఉద్యోగ భద్రత, స్టయిఫండ్ పెంపుదల కోరుతూ రాష్ట్రవ్యాపితంగా నిరాహారదీక్షలు జరుపుతున్న రాష్ట్ర అప్రెంటిస్ అసోసియేషన్ పోరాటానికి, వేతనస్కేళ్ళ పెంపుకు జూనియర్ లెక్చరర్‌లు జరుపుతున్న ఉద్యమానికి సమావేశం సంఘీభావాన్ని ప్రకటించింది.

కాకినాడ పి. జి. కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని మరో తీర్మానంలో డిమాండ్ చేసింది.

సమావేశానికి రాష్ట్ర యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ స్టాలిన్‌బాబు అధ్యక్షత వహించారు

రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ రామకృష్ణారెడ్డి విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ రామనర్సింహారావులు భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రతిపాదించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. సుధాకరరెడ్డి సమావేశంలో ప్రసంగిస్తూ నిరుద్యోగ వ్యతిరేక పోరాటంలో రాజకీయాలతో సంబంధమున్న విద్యార్థి, యువజనులతో పాటుగా ఇతరులను కూడా విస్తృత స్థాయిలో సమీకరించవలసిన ఆవశ్యకతను వివరించారు,

రాష్ట్రంలో వివిధ విద్యా సంస్థల విద్యార్థి యూనియన్ ఎన్నికలలో మితవాద శక్తులను ఓడించటానికి పాక్షికంగా నయినా కొన్నిచోట్ల వామపక్ష శక్తుల ఐక్యతను సాధించటంపట్ల సమావేశం హర్షం వెలిబుచ్చింది

కొన్నిచోట్ల ఈ ఐక్యతను సాధించలేనందున మితవాద శక్తుల విజయానికి అవకాశం కల్పించటం పట్ల సమావేశం ఆందోళనను వ్యక్తం చేసింది.

యూనివర్సిటీల విద్యార్థి యూనియన్ ఎన్నికలలో విద్యార్థి పరిషత్, ఆర్. యస్. యస్ తదితర మితవాద శక్తులను ఓడించేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత సాధనకు కృషి చేయవలసిందిగా తన శాఖలను సమావేశం ఆదేశించింది,

ఈ ఐక్యత సాధనలో కలసిరావలసిందిగా విద్యార్థులను సమావేశం కోరింది.

ప్రేమికుల హత్య !

పెద్దాపురం అక్టోబరు 6

వత్తిపాడు తాలూకా ఏలేశ్వరంలోని క్రైస్తవచర్చి సమీపంలో యువతీ యువకులిద్దరిని ఎవరో కత్తితో పొడిచి చంపి రోడ్డుపైన పడవేశారు

ఈ ఘటన సెప్టెంబరు 29 న జరిగింది వారిద్దరూ ప్రేమికులని భావించబడు తున్నది, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి

యం. పి. శాసనసభ నుండి మొత్తం ప్రతిపక్షం వాకౌట్

లక్నో, అక్టోబర్ 6

మొత్తం ఉత్తర ప్రదేశ్‌లో నిషేధాజ్ఞలు ప్రకటించినందుకు నిరసనగా రాష్ట్ర శాసన సభ నుండి మొత్తం ప్రతిపక్షం — కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ ప్రోగ్రెసివ్ లెజిస్లేచర్ పార్టీ, ఇండిపెండెంట్లు నేడు వాకౌట్ చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని విమర్శించింది.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం, రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితిపైనా, నిషేధాజ్ఞల విధింపుపైనా శ్రీ యస్. డి. మిశ్రా (కాం.) యిచ్చిన వాయిదా తీర్మానం నోటీసును తాను అనుమతించలేదని స్పీకర్ శ్రీ బనార్సీదాస్ తెలిపారు. ఈ విషయాన్ని సాధారణ పరిపాలన. హోం శాఖల పద్దులపై జరిగే చర్చ సందర్భంగా అప్పుడు తీసుకోవాలని పేర్కొన్నారు.

శ్రీ మిశ్రా పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతూ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించిందని, రాష్ట్రంలో ప్రతి చోటా నిషేధాజ్ఞలు విధించారని అన్నారు.

నిరాధారమైన ప్రభుత్వ ఆరోపణలు :

గుజరాత్‌లో శ్రీమతి గాంధీ ప్రసంగం

సూరత్, అక్టోబరు 6

జనతా ప్రభుత్వం తనపై తప్పుడుఆరోపణలుచేస్తూ, చట్ట విరుద్ధ చర్యలను తీసుకుంటున్నదని మాజీ ప్రధాన మంత్రిశ్రీమతి ఇందిరా గాంధీ నేడు విమర్శించారు.

ఇక్కడకు90కిలోమీటర్లదూరంలోసొంగడ్ వద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజల వద్దకు తను వెళ్ళకుండా నిరోధించేందుకే యీ విధంగా చేయటం జరుగుతున్న దని ఆమె అన్నారు.

ఏ విధంగానైనా నాపై వత్తిడి తీసుకురావాలని జనతా ప్రభుత్వం వాంఛిస్తున్నదని అనుభవం తెలియ చేస్తున్నది జైలు కెళ్ళవలసి వచ్చినా లేక ఉరిశిక్షను ఎదుర్కొనవలసి వచ్చినా భయపడక నన్ను ప్రేమించే ప్రజల వద్దకు ఏ దినమైనా నేను వెళతాను" అని అన్నారు.

పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయిన సభలో ఒకవ్యక్తి "మీ ప్రభుత్వ కాలంలో మీరేం చేశారు." అని వేసిన ప్రశ్నకు ఆగ్రహం చెందిన శ్రీమతి ఇందిరా గాంధీ పై విధంగా మాట్లాడారు.

కాంగ్రెసు ప్రభుత్వ పాలన కాలంలో జాతి చరిత్రలో ఎన్నడూ సాధించని రీతిలో వివిధ రంగాలలో పురోగతిని, అభివృద్ధిని సాధించటం జరిగిందని శ్రీమతి గాంధీ పేర్కొన్నారు.

అలవాటు పడ్డచేయి ఊరుకుంటుందా?

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, అక్టోబరు 6

సాధారణ దొంగకి. పోలీసు కానిస్టేబుల్ కి పోలికగ్రహించనిజే జిదొంగ పోలీసుకుచిక్కాడు.

బహుశా యిలాంటి పొరపాటు మరెప్పుడూ చేయకూడదని అతను పది మార్లయినా తనను తాను నిందించుకొని ఉంటాడు.

విజయ నగరానికిచెందిన పోలీసు కానిస్టేబుల్ సాధారణ దుస్తుల్లో పూర్ణా మార్కెట్టులో బత్తాయి పళ్ళు కొనుక్కొంటూ ఉండగా డి. బాబూరావు (28) అనే జేబుదొంగ మెల్లిగా ప్రక్కకుచేరి అతని వద్ద తన చేతులను మప్టీలో ఉన్న కానిస్టేబుల్ జేబులోకి పోనిచ్చాడు.

అసలే అతను పోలీసు కానిస్టేబుల్. యిలాంటి అనేక దొంగల్ని, రౌడీల్ని చూసే ఉంటాడు. ఇదంతా గ్రహించి ఒక్కసారి అతని చేయి గట్టిగా పట్టుకుని దగ్గరిలోవున్న వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో అప్పచెప్పాడు.

బాబూరావు రెండవ పోలీసు స్టేషనులో నమోదయిన నేరస్తుడు. ఇతనిని అరెస్టుచేసి తర్వాత జ్యుడిషియల్ రిమాండుకు పంపారు.

పోలీసుకానిస్టేబుల్ గనకనే సూక్ష్మం గ్రహించి పట్టగలిగాడని దగ్గరలో వున్న ఒక వృద్ధుడువ్యాఖ్యానించాడు ఈసంఘటన యిటీవలనే జరిగింది.

కాంగ్రెస్‌కు కర్నాటక మాజీ మంత్రి రాజీనామా

బెంగళూరు, అక్టోబరు 6

కర్నాటకలో శ్రీ దేవరాజ్ అర్స్ మంత్రి వర్గంనుండి ఇటీవల రాజీనామా చేసిన శ్రీ పి. యస్. పాటిల్ కాంగ్రెసుపార్టీ నుండి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు.

కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కె. హెచ్. పాటిల్‌కు ఒక లేఖరాస్తూరాష్ట్ర పార్టీలో ఇటీవల పరిణామాలతో విసుగు చెందిపోయానని తెలిపారు అగ్ర స్థాయిలో ఉన్నవారి నియంతృత్వ వైఖరి పార్టీని ఊబిలోకి దించిందని ఆయ న్నారు.

రాష్ట్ర రాజకీయాలలో సుస్థిరతను నెలకొల్పేందుకు పార్టీ అధ్యక్షులు శ్రీ పాటిల్ చేసిన యత్నాలు ఫలించకపోవటం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. తిరుగుబాటు దోరణులపట్ల పార్టీ అధిష్టాన వర్గం బుజ్జగింపు దోరణి తనకి సరిపోలేదని చెప్పారు.

అర్థంలేని అనుమానాలు నిండుజీవితాల్లో, ఎలాంటికార్చిచ్చును రేపుతాయో నిరూపించే చక్కనికథాచిత్రం!
చూడండి!
కృష్ణంరాజు సమర్పించు
గోపీకృష్ణా మూవీస్
అమరదీపం
దర్శకుడు కె. రాఘవేంద్రరావు BA

వారం 7-10-77

విశాలాంధ్ర

1977 అక్టోబరు 7 శుక్రవారం

లక్నో-కాన్పూర్ దుర్ఘటనలు

వివిధ మతాలు, కులాలు కోట్లాదిగా వున్న భారత దేశంలో జాతీయ సమైక్యతా సాధన, పరిరక్షణ అన్నది మహత్తర కర్తవ్యం. రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా అన్ని పార్టీలు, వర్గాలు ఏకోన్ముఖంగా కలిసి కృషిచేసే తప్ప పరిపూర్తికాని క్లిష్టతరమైన బాధ్యత యిది ఏవో కొన్ని తాత్కాలిక ఘర్షణలు, క్షణికోద్రేకాలు పెచ్చరిల్లి చిలికి చిలికి గాలివానగామారి సామూహిక హింసాకాండకు, ప్రాణహత్యలకు, విపరీతమైన ఆస్తిపాస్తుల నష్టాలకు దారితీసిన విషాదోదంతాలు మన దేశంలో అనేకం గతంలో జరిగాయి.

విభిన్న మతాలవారి మధ్య కలహాలేగాక ఒకే మతానికి చెందిన వివిధ వర్గాల మధ్య ఘర్షణలు సైతం శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన క్లిష్ట సమస్యగా, పెద్దసవాల్‌గా పరిణమించిన దారుణ అనుభవమూ మనకుంది. మతాలూ కులాలు వైయక్తిక విశ్వాసాలకు పరిమితమైన అంశాలే అయినా చారిత్రక కారణాల దృష్ట్యా మన సమాజంలో వాటికి గల పట్టును గుర్తుంచుకొన్నపుడు ఈ విషయంలో ఎంత జాగ్రత్తగా వ్యవహరించడం అవసరమో స్పష్టమవుతుంది మత, కుల ప్రసక్తిలేని లౌకిక, ప్రజాస్వామ్య లక్ష్య నిర్దేశం చేసుకొన్నప్పటికీ, ఆ మతాలు, కులాలు రద్దు కావాలన్న ఆదర్శాన్ని మహనీయులెందరో పునరుద్ఘాటిస్తున్నప్పటికీ అది యిప్పట్లో వాస్తవరూపంధరించని సుదూరగమ్యంగానే మిగిలిపోయింది. ఈ పరిస్థితుల్లో కనీసం పరస్పర సహనం, సంఘీభావంతో వ్యవహరించే సమన్వయ ధోరణిని పెంపొందించే మేరకైనా కృషి చేయవలసి వుంది

మత కలహాలు జరిగినపుడల్లా శాంతి భద్రతల పరిరక్షణకు పాలనా సంబంధమైన చర్యలు తీసుకోడం, తర్వాత దర్యాప్తు కమిషన్‌లు నియమించడం, తిరిగి అలాంటివి సంభవించే వరకు వాటి నివేదికలను పట్టించుకోకపోవడం మనకలవాటైన సాంప్రదాయంగా వస్తోంది. ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించి తగు సూచనలను చేయడానికి జాతీయ సమైక్యతాసంఘం ఒక ప్రత్యేక విభాగాన్ని సైతం ఏర్పాటుచేసింది ఒక్క మతపరమైన విషయంలోనే కాక భాషా, ప్రాంతీయ వైవిధ్యాలున్న మన దేశంలో జాతీయ సమైక్యతా సాధన దిశగా తగు కృషి జరగకపోవడమే తరచు ఘర్షణలు చెలరేగి ఉద్రిక్తత లేర్పడడానికి మూలకారణం.

ఇటీవల ఉత్తరప్రదేశ్ లోని లక్నో, కాన్పూర్ లాంటి పెద్ద పట్టణాలలో ముస్లిం మతస్థులైన షియా - సున్నీ తెగల మధ్య ఘర్షణలు చెలరేగడం ఈ విషాద వాస్తవాన్నే తెలియ చేస్తుంది. ఈ రకమైన తగాదాలు జరగడం యిదే మొదటిసారి కాదు. కాని ఈసారి దాని తీవ్రత కొట్టొచ్చినట్లుగా వ్యక్తమయింది. రోజుల తరబడి ఘర్షణలు వీధి కొట్లాటలు కర్ఫ్యూలు- యిలా ప్రజా జీవనం ప్రశాంతంగా సాగడానికి అవరోధాలు కలిగాయి. అసలు సమస్యే సున్నితమూ, ఉద్రిక్త స్వభావం కలదికాగా దానిని ఎదుర్కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ వ్యవహరించిన తీరు దానిని మరింత రెచ్చగొట్టేదిగా వుంది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఒక మంత్రి రాజీనామా వరకూ వెళ్ళింది. ఈ పట్టణాలను పర్యటించిన ఢిల్లీ జామా మసీదు ఇమామ్ బుఖారీ తాజాగా చేసిన ప్రకటనలో ఈ ఘటనలకు షియా - సున్నీల వివాదంకన్నా పోలీసు అత్యాచారాలే కారణం అని విమర్శించారు. ఏమైనా యిలాంటి సందర్భాల్లో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో బాధ్యులైన వారు సకాలంలో, సక్రమంగా, సమర్థవంతంగానే కాక నిగ్రహంతో వ్యవహరించడం అవసరం.

గోదావరి ఖనివద్ద సింగరేణి కాలరీస్ ఆస్పత్రికి ప్రారంభోత్సవం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, అక్టోబరు 5

సింగరేణి బొగ్గుగనుల సంస్థ, తమ కార్మికుల నిమిత్తం అత్యంత ఆధునిక సదుపాయాలతో రు. 50 లక్షల ఖర్చుతో ఏర్పరచిన ఆస్పత్రి భవనాలకు ఈ నెల 2 వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

గోదావరి లోయ గని ప్రాంతమంతటినీ కలిపే రోడ్డు నిర్మించే కార్యక్రమంలో భాగంగా రామగుండం వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి 2 వ తేదీ సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు.

ఆస్పత్రి భవనాలకు ఎదురుగా జరిగిన బహిరంగసభకు పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు అధ్యక్షత వహించారు.

గోదావరి లోయ ప్రాంతం ఆంధ్రప్రదేశ్ మాంఛెస్టర్‌గా భవిష్యత్తులో రూపొందుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆసిఫాబాద్‌నుండి కొత్తగూడెం వరకూ మొత్తం 2 వందల మైళ్ళపొడుగున రోడ్డు పడినప్పుడు ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు.

సకల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కొమరయ్య ప్రసంగిస్తూ దేశంలోని ఏ బొగ్గు గనులలోనూ లేనంత స్థాయిలో సింగరేణి కార్మికులకు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నందుకు యాజమాన్యాన్ని అభినందించారు.

ఇంత అభివృద్ధి సాధించడానికి కార్మికులు కష్టించి పనిచేసి లక్ష్యాలు మించి ఉత్పత్తి సాధించడం ప్రధాన కారణమని మరువకూడదన్నారు.

బొగ్గు గనులలో ప్రమాదాలు హెచ్చుగా వుంటాయి గనుక అన్ని రకాల సౌకర్యాలు కూడా ఉత్పత్తిలో భాగంగానే తాము పెరిగ జేస్తామని ఆయన స్పష్టం చేశారు.

రోడ్డు భవనాల చీఫ్ ఇంజనీర్ శ్రీ కృష్ణమోహనరావు ప్రసంగిస్తూ బొగ్గుగని ప్రాంతాలను కలిపే 200 మైళ్ళ రోడ్డు నిర్మాణానికి రు. 7.5 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఇందులో కేంద్రం రు 1 కోటి 50 లక్షలు యిచ్చిందని, బొగ్గుపై విధించిన పన్నువల్ల ఆదాయంలభిస్తుందని సింగరేణి మేనేజిమెంట సహకారంతో కార్యక్రమం క్షిప్రగతిని పనులు జరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు రు 2 కోట్ల 10 లక్షల ఖర్చుతో గోదావరిపై నిర్మించే "[illegible]" బ్రిడ్జి మూడేళ్ళలో - అంటే 1980 ఏప్రిల్‌నాటికి పూర్తయి రాకపోకలకు సిద్ధంగా వుంటుందన్నారు

ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఆనంద ఖని దాకా రోడ్ పొడిగించవలసివుందని ఆయన చెప్పారు ఇంత పెద్ద బ్రిడ్జి ఆర్ అండ్ బి శాఖ చేపట్టటం యిదే మొదటిసారి అన్నారు

సింగరేణి కాలరీస్ ఛైర్మన్ శ్రీ రామన్ ప్రసంగిస్తూ భవిష్యత్తులో బొగ్గు గనులలో రామగుండం ప్రధానస్థానం పొందబోతున్నదన్నారు, ప్రస్తుతం 55 వేలమందికార్మికులున్న ఈ ప్రభుత్వసంస్థలో కొద్ది సంవత్సరాలలో కార్మికులసంఖ్య లక్షవరకు పెరుగగలదని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

రాష్ట్ర వైద్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు, చేనేతమంత్రి శ్రీ కె. వి. కేశవులు ప్రసంగిస్తూ రాష్ట్రంలో వివిధరంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చేసిన కృషిని శ్లాఘించారు.

ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు శ్రీ నాగయ్యరెడ్డి అనగాంపర్పంచ్ శ్రీ జనార్దనరెడ్డి శాసనసభ్యులు శ్రీ ఈశ్వర్ ప్రభృతులు ప్రసంగించారు. వైద్యాధికారి డాక్టర్ కె. ఆర్. ఆర్. మోహన్‌రావు స్వాగతం చెప్పారు.

బహిరంగ సభ

రాష్ట్రంలో వచ్చే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు మళ్ళీ పెద్ద మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 2వతేదీన గోదావరి ఖనిలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ నమ్మకంగా చెప్పారు. సభా ప్రారంభంలో ముఖ్యమంత్రి రాగానే ఒకసారి, చివర్లో ముఖ్యమంత్రి మాట్లాడడానికి లేచినపుడు ఒకసారి సభలో "వెంగళరావు డౌన్ డౌన్" అని కొద్దిమంది నినాదాలు చేశారు.

సభారంభంలో కొద్ది మంది ముఖ్యమంత్రికి మద్దతుగా నినాదాలు చేశారు. అయితే అత్యధికులైన కార్మికులు వింతగా ఈ తమాషా చూస్తూ వూరుకున్నారు. అప్పటి దాకా దూరంగా నిలబడి ఏమి పట్టకుండా చూస్తున్న కార్మికులు సద్దుమణిగాక సభలో ప్రసంగాలు వినడానికి వచ్చి కూర్చున్నారు

ఈ ఘటనతో ముఖ్యమంత్రి కోపంగా మాట్లాడుతూ 'యిది చేతకాని పని' అన్నారు. "దమ్ముంటే ఎన్నికలలో మమ్మల్ని గెలవాలి" అని సవాలు చేశారు. 'కేకలకు బెదిరేవాణ్ని కాను" అని ప్రకటించారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామంటూ జనతా పార్టీ వారు చేసిన తీర్మానాన్ని ప్రస్తావించి యిది జనతా పార్టీ దేశస్థాయివిధానమయితే సంతోషమన్నారు. కొన్ని రాష్ట్రాలలో జనతాపార్టీ కూడాఅధికారంలోవుందన్న సంగతి మరిచిపోకూడదన్నారు. అక్కడ కాంగ్రెస్‌కూడా ఈ పద్ధతే అవలంబించగలదన్నారు.

మారుతున్న ప్రపంచం

దక్షిణాఫ్రికా విద్యార్థి నాయకుడు స్టీవెన్‌బైకో "హత్య" వెనుక అంతర్యం

ఒక మహోదయుడు [illegible] ప్రముఖుడు; ఆఫ్రికా జాతీయుల విమోచన పోరాటంలో యింకొకడు అమరుడై [illegible]; ఈ యుద్ధవీరుడు ఒకరే; ఆయన స్టీవెన్‌బైకో వయస్సు 31 సంవత్సరాలు దాటలేదు. బ్లాక్ సౌత్ ఆఫ్రికా స్టూడెంట్సు ఆర్గనైజేషన్ సంస్థాపక సభ్యుడు. నేషనల్ బ్లాక్ పీపుల్స్ కన్వెన్షన్ గౌరవాధ్యక్షుడు: తిరుగులేని విద్యార్థి నాయకుడు. అల్పసంఖ్యాకవర్గ శ్వేతజాతి దురహంకార ప్రభుత్వ ప్రధాని వోర్‌స్టర్ దమనకాండకు [illegible] విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆఫ్రికా జాతీయుల వూపిరి, ప్రాణాలలో ఒక భాగం విద్యార్థి నాయకుడు.

దక్షిణాఫ్రికాలోని తూర్పు కేప్ జిల్లాలో ఆగస్టు 18న ఆయన్ను అరెస్టు చేశారు. బీభత్స కాండనిరోధక చట్టం క్రింద ఆయనతో పాటు మరో వ్యక్తిని అరెస్టు చేశారు. పోర్టు ఎలిజబెత్‌లో ఆయన్ను నిర్బంధించారు. సెప్టెంబరు 5నుండి బైకో నిరాహారదీక్ష జరిపారు తరువాత ఆరు రోజులకు ఆయన్ను ప్రిటోరియా సెంట్రల్ జైలుకు మార్చారు. తరువాత అర్ధరాత్రి హత్య చేశారు. ఆత్మహత్య అని పేరు పెట్టారు.

వోర్‌స్టర్ ప్రభుత్వానికి యీ హత్యలు వెన్నతో పెట్టిన విద్యే. ఇలాంటి వారి సంఖ్య యిప్పటికి దాదాపు 30కి చేరింది. బైకో హత్య చేయబడటానికి నాలుగురోజుల ముందే జైలులో మృతి చెందిన మరో నాయకుని "ఆత్మహత్య కథనం"పై దర్యాప్తు ముగించబడింది. కేప్‌టౌన్ పోలీసు కేంద్ర కార్యాలయంలో [illegible] ఒక దుప్పటి పీలికతో ఉరిపోసుకొని చనిపోయాడని యీ దర్యాప్తులో తెలియజేశారు.

కొద్ది సంవత్సరాల క్రితం దక్షిణాఫ్రికా విముక్తి ఉద్యమ నాయకుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఆల్బర్టు లుటూలి రైలు క్రింద పడి చనిపోయాడని కట్టుకథలు సృష్టించిన వోర్‌స్టర్ ఆయన వెంటవున్న పైశాచిక పాలకులకు "హత్యలు - ఆత్మహత్యలు" నాటకం కొత్తదేమీకాదు.

బైకో నిరాహారదీక్షవల్లనే చనిపోయాడని వోర్‌స్టర్ మంత్రులు ప్రకటిస్తున్నారు. పైగా ఆయన చనిపోయేముందు ఒక సూది (ఇంట్రావెనస్) యిచ్చారు. ఇది బలవర్ధకమైన సూది అని కూడా తెలిపారు. అందుకే బైకో భార్య ఎన్‌ట్సికి "ఆయన నిరాహారదీక్షవల్ల చనిపోలేదు, వారంరోజులు ఆహారం లేకుండా వుంటేనే చనిపోయే అంతటి బలహీనుడుకాదు. ఇది నమ్మలేని కల్పితకథ" అని స్పష్టీకరించింది.

బైకో హత్య వెనుక ఒక పెద్ద కథ వున్నట్లు రాజకీయ పరిశీలకుల కథనం. ఇదివోర్‌స్టర్ దుష్టపథకం. రోజులు గడిచే కొద్దీ దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య పోరాట సమస్యపై ప్రధానివోర్‌స్టరకు, అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టరకు తీవ్రమైన అభిప్రాయ భేదాలు పొడసూపుతూ వస్తున్నాయి. అమెరికా తనకు గిరిగీస్తున్నదని వోర్‌స్టర్ భావిస్తూ వస్తున్నాడు. ఈ పూర్వరంగంలోనే "బైకో మితవాద అని భావించిన ఐ. రా. స. లోని అమెరికా శాశ్వత ప్రతినిధి ఆండ్రూయంగ్ సెనెట్ ఆఫ్రికా వ్యవహారాల సబ్ కమిటీ కన్వీనర్ డిక్ క్లార్క్‌లు బైకోతో చర్చలు జరిపారు.

దక్షిణాఫ్రికాలో తెల్లజాతివినల్లజాతివిభేదం చేయడానికి బైకో ఉపయోగపడతాడన్నదే వీరి ఉబలాటం; ఈ పన్నాగాలను గమనించిన వోర్‌స్టర్ బైకో తనకు అపరోధంగా వున్నాడనీ యితనిని తొలగించాలనీ నిశ్చయించాడు. అరెస్టు చేసి హత్య చేయించాడు.

అయితే దీనికి సంబంధించిన నిజానిజాలు ఎలా వున్నా బైకో హత్యకు బాధ్యుడు వోర్‌స్టరే అన్న విషయం నిర్వివాదాంశం. బైకో శవపరీక్ష నివేదిక ఏదో ప్రకటించవలసివున్నది. కాని అక్టోబర్ 10 నాటికి దీనిని వాయిదా వేశారు.

ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో బైకో హత్యకు నిరసనగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున నిరసనసమ్మెలు నిర్వహించుకున్నారు పైగా అక్టోబరు 11న దక్షిణాఫ్రికా రాజకీయ ఖైదీల సంఘీభావ దినోత్సవంజరుపవలసిందిగా ఐక్యరాజ్య సమితి పిలుపు యిచ్చింది.

హిట్లర్ మళ్ళీ బ్రతుకుతున్నాడా?

ఐరోపాలో తిరిగి ఫాసిజం వీరాధి తలెత్తుతున్నదోననులు రోజురోజుకు ప్రస్ఫుటమవుతున్నాయి ఫాసిజానికి బలైపోయిన వారి స్మృత్యర్థం యిటీవల బెర్లిన్‌లో జరిగిన సాంవత్సరిక మహాసభలో పశ్చిమ జర్మనీ సోషలిస్టు యూనిటీ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఎరిచ్ ముకెన్‌బర్గర్ ప్రసంగిస్తూ పశ్చిమ జర్మనీలో తిరిగి నాజీలు తలెత్తుతున్నదని హెచ్చరించారు. అంతకు ముందు సోషల్ డెమోక్రటిక్ పార్టీ చైర్మన్ విల్లీ బ్రాంట్ గూడా యిలాంటి హెచ్చరికే చేశారు. ఫాసిస్టు శక్తులు దేశాన్ని భయంకరమైన వినాశకర పరిణామాల అంచులకు గొనిపోతున్నాయని హెచ్చరించారు.

అయితే సోషల్ డెమోక్రటిక్ పార్టీగానీ, దాని ప్రభుత్వంగానీ యీ 'భయానక విపత్తు'ను నివారించడానికి కేమాత్రం శ్రద్ధ లేదా చర్యలు తీసుకోవడంలేదు. అదే జరిగితే ఇటలీ జైలునుండి తప్పించుకొని పారిపోయి-వచ్చిన నాజీయుద్ధ ఖైదీలకు పశ్చిమ జర్మనీలో సాదర సత్కారాలు అందచేయరు. ప్రభుత్వరక్షణ క్రింద వుంచరు. ఇంకా చాలా వున్నాయి యిలాంటి ఘటనలు.

అనేక అసోసియేషన్లు క్లబ్‌లు, ముఠాలు కుప్పతెప్పలుగా వెలుస్తున్నాయి. వీటి లక్ష్యం ఒక్కటే: బహిరంగంగా, రహస్యంగా నాజీ సిద్ధాంతాల ప్రచారమే. పైగా చిన్నపిల్లలను, పసిపాపలను దాదాపు విషం పోసి పెంచుతున్నారంటే అతిశయోక్తి కాజాలదు. అందుకు చాలా ఉదాహరణలున్నాయి.

"అడాల్ఫ్ హిట్లర్ గురించి నీకేమి తెలుసు?" అన్న ప్రశ్నకు వైన్స్‌బర్గ్ పట్టణంలోని ఒక సెకండరీ పాఠశాల విద్యార్థులు యిచ్చిన సమాధానాలు చూస్తే ఎంతటి భయానకమైన ప్రచారం కొనసాగుతున్నదో అర్థం అవుతుంది. "హిట్లర్ మొదటి ప్రపంచ యుద్ధంలో ఓడిపోయాడు; రెండవ ప్రపంచ యుద్ధంలో గెలిచాడు: హిట్లర్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు; హిట్లర్ కమ్యూనిస్టు దండను తుడిచివేసి, ప్రపంచాన్ని, బందిపోటు దొంగల, సంఘవ్యతిరేక శక్తుల బారినుండి రక్షించాడు. హిట్లర్ తిరిగి అధికారంలోనికి వస్తే ప్రపంచం సుభిక్షంగా వుంటుంది. యుద్ధం సమయంలో ఆయన నిరుద్యోగ నిర్మూలన కావించాడు.

జర్మనీకి,ఐరోపాకుమూడుదశాబ్దాల క్రితం వినాశకర పరిస్థితులు, బాధలు, గాథలు, [illegible] మిగిల్చిపోయిన హిట్లర్ విధానాలు, వ్యక్తిత్వంగురించి ఈ కుహనా చరిత్రకారుల తీర్పులివి:

హిట్లర్‌ను నాజీజాన్నీను ప్రశంసిస్తూ గ్రంథాలు, పుస్తకాలు పెద్దఎత్తున వెలువడుతున్నాయి ఇటీవల హిట్లర్‌పై ఒక పూర్తి నిడివి ఫిల్మును నిర్మించారు. హిట్లర్‌కాలంలో తీసిన అనేక డాక్యుమెంటరీలను యిందులో జోడించారు. ఈ చిత్రం హిట్లర్ "మహోన్నతుడు" అనీ ఆయనది స్వర్ణయుగమనీ ప్రజలు అనుకొనేటట్లు తీశారు.

హిట్లర్ దుర్మార్గాలను, దుశ్చర్యలను ఎందుకు తీయలేదని విమర్శకుల అన్న ప్రశ్నకు యీ చిత్ర నిర్మాత సమాధానం యిది. "అందరికీ తెలిసిన విషయాలు నేనెందుకు తీయాలి."

మరి భావితరాలకు హిట్లర్ మహత్తరలు చూపించే ఘనకార్యం ఇదేకదా? 1930 దశకం ఐరోపాలో తిరిగి పునరావృతం కానున్నదా?

—సారథి

వ్యక్తి ప్రతిష్ఠను పెంచటానికి రేడియో సమాచారశాఖ పూర్తిగా వినియోగం

షా కమిషన్‌ముందు సమాచార్ అధికారి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 6

అత్యవసర పరిస్థితి కాలంలో రేడియో సమాచారశాఖ కార్యకలాపాలు దాదాపు మొత్తంగా ఒక వ్యక్తి ప్రతిష్ఠను పెంపొందించే దానికే పూర్తిగా పరిమితమయ్యాయని కేంద్రప్రభుత్వ ప్రధాన సమాచార అధికారి శ్రీ ఎల్. దయాళ్ (ప్రస్తుతం సెలవుపై వున్నారు) 1వ తేదీ శనివారం షా కమిషన్ ముందు తెలిపారు.

ప్రభుత్వానికి, పాలక పార్టీకి మధ్యగల తేడా చెదిరిపోయిందని ఆయన అన్నారు, "మేమంతా ఉక్కిరి బిక్కిరి అయ్యాం, ఏమి చేయాలి, దీని నుండి ఎలా బయటపడా అన్నదే ప్రశ్నగా మిగిలింది" అని అన్నారు.

గత మార్చి ఎన్నికలను ప్రకటించిన తరువాత కూడా వాస్తవానికి సెన్సారును ఉపసంహరించటం జరగలేదని చెప్పారు.

పాత్రికేయులను వత్తిడి చేయటానికి సాధనంగా తనను ఉపయోగించారని చెప్పారు. స్టేట్స్‌మన్ సంపాదకునితో జరిపిన సంభాషణను ఆయన ఈ సదర్భంగా ప్రస్తావించారు,

అన్నటి రేడియో సమాచార శాఖ మంత్రి ఆదేశం మేరకే తాను స్టేట్స్‌మన్‌సంపాదకుడు శ్రీ ఎస్. ఎన్. సాహేను కలుసుకున్నానని అన్నారు. ఆ పని చేయటానికి తాను తిరస్కరించి వుండాల్సిందని చెప్పారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్, స్టేట్స్‌మన్ పత్రికల వైఖరి ప్రభుత్వానికి కంటగింపుగా వుండేది. వాటి పైఅరి సక్రమంగా లేదని అన్నటి ప్రభుత్వం భావించింది. ఈ రెండు పేపర్లపై తరచుగా ప్రిసెన్సార్‌షిప్ విధించబడింది వాణిజ్య ప్రకటనలు తిరస్కరించబడ్డాయి.

ఈ పత్రికల యాజమాన్య బోర్డులను అదుపు చేయటానికి ప్రయత్నాలు జరిగాయి ఎన్నికల ప్రకటన, సెన్సార్‌షిప్ రద్దు అనంతరం కూడా ఈ పత్రికలు ప్రభుత్వం పట్ల విమర్శనా దృక్పథంతోనే వున్నట్లు ప్రభుత్వం భావించింది.

స్టేట్స్‌మన్‌పై తన అభిప్రాయాలను పత్రిక సంపాదకునికి తెలియ చేయవలసిందిగా రేడియో సమాచారశాఖమంత్రి తననుకోరారు గత జనవరిలో పత్రికా సంపాదకుడు శ్రీ సాహేను కలుసుకుని మంత్రి అభిప్రాయాన్ని తెలియ జేశాను శ్రీ సాహితో నేను జరిపిన సంప్రదింపులఫలితంగా పత్రిక తన సంపాదకీయ విధానాన్ని మార్చుకుంటుందని అపుడు నేను భావించలేదు. అందు చేతనేను దీన్నిబెదిరింపుగాగాని హెచ్చరికగాగాని భావించలేదు.

రేడియో సమాచారశాఖ కార్యదర్శి ఆదేశం మేరకే జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రషీదుద్దీన్ ఖాన్ వ్రాసిన వ్యాసాన్ని ప్రచురణ నిమిత్తం హిందూస్థాన్ టైమ్స్ పత్రికా సంపాదకునికి యిచ్చానని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు.

దేశ రాజకీయ రంగంలో కాంగ్రెసుపార్టీ ఒక్కటే చివరకు విజయాన్ని సాధించగలదన్న సిద్ధాంతాన్ని ముందుంచటానికి ఈ వ్యాసంలో ప్రయత్నం జరిగింది. ఈ వ్యాసాన్ని ప్రచురించటానికి పత్రిక ఎడిటర్ అంగీకరించక పోవటం సక్రమమేనని అన్నారు.

షా : అధికారంలోవున్నపార్టీ, ఎగ్జిక్యూటివ్, మంత్రులమధ్యగల తేడాను తొలగించి ఎన్నికల నిమిత్తం ఎగ్జిక్యూటివ్‌ను పాలక పార్టీ తన సాధనంగా వినియోగించుకున్నట్టు ఈ ఘటనలు సూచించడం లేదా?

దయాళ్ : వ్యాసం ప్రచురించబడటానికి రేడియో సమాచార శాఖ చేసిన ప్రయత్నాలనుబట్టిచూస్తే మీరనుకున్నట్లుగానే భావించవలసివస్తుంది. వ్యాసం ప్రచురించబడేలా రేడియో సమాచార శాఖ ప్రయత్నించటం పొరపాటు

"టైమ్స్ ఆఫ్ ఇండియా" సంపాదకులు శ్రీ గిరిలాల్ జైన్‌ను వత్తిడి చేయడానికి తాను ప్రయత్నించానన్నది వాస్తవం కాదని అన్నారు.

[illegible], ఆర్గ్ పత్రికలపై ప్రభుత్వం పట్ల సక్రమంగా లేదని ఆ పత్రికల సంపాదకులకు తెలియచేయవలసిందిగా రేడియో సమాచారశాఖ మంత్రి తనను ఆదేశించారని, ఆ విధంగానే తాను తెలిపానని అన్నారు.

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతిష్ఠను పెంచటమే రేడియో సమాచారశాఖ ప్రధాన కార్యక్రమంగా వుండేదని అన్నారు. అయితే ప్రతిష్ఠను పెంచే కార్యక్రమం అధికార ప్రచార సాధనాలు, రేడియో, టి. వి. కి పరిమితమై వున్నాయని అన్నారు.

మాజీ ప్రధాని ఎన్నికల సభల ఫోటోలను తీయటానికి ఏర్పాట్లు చేయవలసిందిగా తాను పి. ఐ. బి. అధికారులకు ఆదేశాలిచ్చానన్నదివాస్తవం కాదని అన్నారు.

కత్తిరింపులు

రాజకీయ అధికార హస్తగతానికి ఆర్.యస్.యస్. నేతల పథకాలు

ఇటీవల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్. యస్. యస్) సర్ సంఘ్ చాలక్ శ్రీ దియోరస్ బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలోని ఒక సమావేశంలో ప్రసంగించారు. దీనికి ఆర్. యస్. యస్. కు చెందిన పలువురు లెక్చరర్లు,విద్యార్థులు హాజరయ్యారు. పైగా వీరిని ఎంపిక చేసి సమావేశానికి ఆహ్వానించారట. వచ్చిన వారందరూ దియోరస్‌పై అనేక ప్రశ్నల వర్షం కురిపించారు. అవినీతి పరులైన బిజూ పట్నాయక్, హెచ్. యం. పటేల్, ప్రకాశ్‌సింగ్ బాదల్ లాంటి వారిని మీరు ఎలా సమర్థిస్తున్నారు. వారితో కలసి ఎలా పని చేయ గలుగుతున్నారు? ఇలా జరుగుతుంటే ఆర్. యస్. యస్. జన సంఘం పలుకు ప్రతిష్ఠలు నాశనమై పోవడంలేదా? అని ప్రశ్నించారట.

వీటికి సమాధానంగా ఆ సర్ సంఘ్ చాలక్ సుదీర్ఘ ఉపన్యాసం చేశారు, కాని వారి శిష్యబృందం సంతృప్తి చెందిందో లేదో తెలియదు మరి. ఆయన ప్రసంగం యిలా సాగిందట.

"ఆర్. యస్. యస్, జనసంఘాలు తమ స్వంత బలంపై ఆధారపడి అధికారంలోకి రాలేవు మనకు మిత్రులుకావాలి. ఈ రోజున కాంగ్రెస్ [సిండికేటు] బి. యల్. డి, సోషలిస్టు పార్టీలే మన మిత్రపక్షాలు అందువల్ల పట్నాయక్, పటేల్ వంటి వారిని మనం సహించి ఊరుకోవాలి మన కర్తవ్యాన్ని పరిపూర్తి చేయడానికి వీలుగా ముందుకు పోవాలి అందుకు మనం గద్దె ఎక్కడం, అధికారం పంచుకోవడం అత్యవసరం అంటే మనం ఎల్లప్పుడూ ఇలాగే ఉండా అని కాదు: మన మిత్రులు ఎల్లకాలం మనతో వుండరు.

ఉదాహరణకు కాంగ్రెసు తీసుకోండి. దానికి మొరార్జీ దేశాయ్, సి. బి. గుప్తా, నిజలింగప్ప లాంటివారు కొద్ది మంది నాయకులే వున్నారు. ఎక్కడా ఆపార్టీకి బలంలేదు. ఈ నాయకుల పని ముగిసిందా ఎంతోకాలం పట్టదు ఆ పార్టీ అదృశ్యం కావడానికి.

మీకు తెలుసు భారతీయ లోక్‌దళ్ అతుకులబొంత, దానిని ఐక్యంగా వుంచగలిగిన వారొక్కరే, అతడే చరణ్‌సింగు, ఆయనే కురువృద్ధుడు. పైగా వ్యాధితో తీసుకొంటున్నాడు ఆయన చస్తే ఎవరూ వుండరు ఆ పార్టీని స్వాయత్తం చేసుకోవచ్చు. ఇక మనం వున్నాము అసలు పని చేయడానికి

సోషలిస్టుపార్టీ, అది జనతాపార్టీ కీర్తి ప్రతిష్ఠలమీదఆధారపడివుంది సి. ఎఫ్. డి (ప్రజాస్వామ్య కాంగ్రెస్) సంస్థగూడా అంతే చెప్పుకోతగ్గ ప్రాంతంలోనూ వీటికి బలాలులేవు మొరార్జీదేశాయ్ [illegible] తీరా పని ముగిస్తే జార్జి ఫెర్నాండెజ్, బహుగుణల సంగతిచూడటం చాలా సులభం.',

దియోరస్ మరో విషయం కూడా చెప్పాడట. భారతదేశంలో నేడు మూడు అఖిల భారత పార్టీలేవున్నాయని కూడా అన్నాడు ఒకటితమస్వంత పార్టీ అంటే ఆర్. యస్. యస్: జనసంఘం, రెండు కాంగ్రెస్, మూడు భారత కమ్యూనిస్టు పార్టీ. పైగా ఆఖరి పార్టీచాలా ప్రమాదకరమైన ప్రత్యర్థి అని కూడా చెప్పారు.

ఇదే అభిప్రాయాన్ని ఆర్ యస్ యస్ సర్ కార్యవాహ (ప్రధాన కార్యదర్శి) మాధవరావుమూలే కూడా సమర్థిస్తున్నాడు. ఢిల్లీ పత్రిక మార్నింగ్ ఎకోకు యిచ్చిన యింటర్వ్యూలో దియోరస్‌ను సమర్థించాడు. దేశంలో యిక ముందు జనతా పార్టీ, కమ్యూనిస్టుపార్టీలు మాత్రమే మిగులుతాయని అన్నాడు. "కమ్యూనిస్టు పార్టీయా లేక కమ్యూనిస్టుపార్టీలా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ అది వారే నిర్ణయించుకోవాలని అన్నారు.

ఆ పత్రికా విలేకరి కొంచెం [illegible] మనే విధంగా యిలా అన్నారు,

"అవి కార్యకర్తలు బాగా వున్న పార్టీలు. గనుక భవిష్యత్తులో మిగిలే పార్టీలు ఆర్.యస్.యస్, సి పి యం, సి పి యం యల్ అని నేను అనుకొంటున్నాను".

అధికారం హస్తగతం చేసుకొనేందుకు కాదు ఆర్. యస్. యస్. రాజకీయాల్లో వున్నది, జనతా వుంటుంది. భారత కమ్యూనిస్టుపార్టీ వుంటుంది. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈపార్టీల నాయకులందరూ 70 సంవత్సరాల పైబడ్డవారు. లేదా 70 సంవత్సరాల సమీపిస్తున్నారు. మా నాయకులంతా 50 ఏండ్లవాళ్ళే. మేము పైకి రావడానికి కొంచెం కాలం మాత్రమే పడుతుంది

— విజయ్

(న్యూఏజ్, అక్టోబరు 2)

మిర్యాలగూడలో అగ్నిమాప

మహాశయా!

మిర్యాలగూడెంలో ఎన్నో మిల్లులు, సినిమా థియేటర్లు, ఫుడ్‌కార్పొరేషన్ రైస్ మిల్లు, నిజాం షుగర్‌ఫ్యాక్టరీ, బట్టలషాపులు, ఆహార పదార్థాల షాపులు వున్నప్పటికీ అగ్నిమాపక కేంద్రంలేదు.

అగ్నిమాపక కేంద్రం లేనందున స్థానిక ప్రజలు, రైస్‌మిల్లు యజమానులు ఆందోళన చెందుతున్నారు. కావున ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

ఇట్లు
జి. సుబ్బారావు
విజయపురి [నార్త్]

మాకు రక్షణ లేదా?

మహాశయా!

గత నెల 29 న నా తమ్ముడు గాలిపట్టు ప్రసాదరావు నేను చిల్లకపాటు కోమటి యింటికి వెళ్తుండగా అక్కడ రోడ్డుమీద యిద్దరు మనుషులు కూర్చుని వున్నారు, మా తమ్ముడు మా లారీ కు వాళ్ళ అనుకొని "యిసుక లారీలు వస్తున్నాయి మట్టి వేయడానికి లారీ లేరా" అన్నారు. అక్కడవున్నవాళ్ళు పలుకలేదు. ప్రసాదరావు దుకాణం లోంచి రోడ్డుమీదకు వచ్చారు. యింతలో మస్తాన్ బూతులు తిడుతూ ప్రసాదరావు మీదకు వచ్చి కొడుతుండగా నేను విడదీశాను. నన్ను కూడా తిడుతూ కర్రతో నా కుడిరెక్కమీద కొట్టగా గాయు పడిపోయినది. యింతలో నా మరొక తమ్ముడు గాలిపట్టు దేవదానం వచ్చాడు. అతనిని కూడా కొట్టాడు. యీ విషయం పెడన పోలీసు స్టేషనులో రిపోర్టు చేశాం. యీతని తండ్రిగతంలో ఖూనీకేసుముద్దాయి, దుర్మార్గపు కుటుంబం. మేము నిరుపేదలం. బ్రతకడమే కష్టము. మా ప్రాణాలకుప్రమాదం అని భయపడుతున్నాము. మాకు తగు రక్షణ కల్పించాలని నిందితులను తగు విధముగా శిక్షించాలని కోరుతున్నాము.

ఇట్లు
పెరికె కమలమ్మ
పెడన, బందరు తాలూకా.

అడ్డుతొలగించని మాను

మహాశయా!

పటమట బందరురోడ్డునందు 1976వ సం|| సెప్టెంబరు నెలలో పడ్డ పెద్ద వృక్షం కొమ్మలు మాత్రమే కొట్టి మానును వదలి వేసినారు,

రోడ్డులో నాలుగో వంతు భాగాన్ని ఆక్రమించి వాహనాలకు, బాటసారులకు ప్రమాదాన్ని కలుగ జేస్తోంది. ప్రమాదములు ఎన్నో జరిగినా అధికారులు గ్రహించి నట్టులేదు.

ఇప్పటికైనా అధికారులు ఆలస్యం చేయక మానును తొలగించి మనుషుల ప్రాణాలను, వాహనాల దేమేజీకిగురికాకుండా చర్యలు గైకొంటారని ఆశిస్తున్నాను.

టి. కె. యమ్. రాజు
పటమట,
విజయవాడ_6

త్వరలో పశ్చిమ జర్మనీ ప్రతినిధి వర్గం రాక

భారత్‌కు ఆర్థిక సహాయంపై చర్చలకు

న్యూఢిల్లీ, అక్టోబరు 5

1977_78 సంవత్సరానికి భారతదేశానికి సహాయం చేసే విషయమై ఆర్థిక మంత్రిత్వశాఖతో చర్చలకు పశ్చిమ జర్మనీ అధికార ప్రతినిధివర్గం న్యూఢిల్లీలో అక్టోబరు 10 నుండి 15 వరకు పర్యటిస్తుంది.

1976_77 సంవత్సరంలో కంటె, యీ సంవత్సరం పెద్ద మొత్తం సహాయం చెయ్యడానికి పశ్చిమ జర్మనీ సిద్ధంగా వున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం చేసిన ప్రాజెక్టు ప్రాజెక్టేతర సహాయం, ఋణాలు చెల్లింపులో సాయంతో సహా మొత్తం 34కోట్లు వుంది.

ఎయిర్ ఇండియా కన్సార్టియంలో జపాన్, తదితర సభ్య దేశాలలాగే పశ్చిమ జర్మనీకూడా సభ్యదేశం అయినా, వర్తమాన సంవత్సరంలో ఋణ సహాయం చెయ్యడం లేదు. గత జూలైలో పారిస్‌లో జరిగిన కన్సార్టియం సమావేశంలో భారత్‌కు చేసే సహాయం మొత్తాన్ని పెంచమన్నట్లు సూచన ప్రాయంగా తెలియజేశాయి పశ్చిమజర్మనీ యిప్పుడు సులభ షరతులపై సహాయం చేస్తూంది.

మెడికల్ రిప్రజెంటేటివ్స్‌చే నల్ల బ్యాడ్జీలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 5

మెడికల్ రిప్రజెంటేటివ్స్ నిన్న పనిచేసే సందర్భంగా "టై" లేకుండా నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్కెల దినాన్ని పాటించారు,

ఆల్ ఇండియా కెమికల్, ఫార్మాస్యూటికల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, మరియు ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆఫ్ ఇండియా పిలుపుపై కోర్కెల దినాన్ని పాటించారు, మందుల పరిశ్రమకు చెందిన అన్ని విభాగాలలో పని చేసేవారు కోర్కెల దినాన్ని పాటించారు.

మందుల ధరలు తగ్గించాలని, అత్యవసర పరిస్థితిలో కక్షసాధింపు చర్యలకు గురైన వారిని తిరిగి నియమించాలని, బోనస్, కరువుభత్యం, ట్రేడ్ యూనియన్ హక్కులను పునరుద్ధరించాలని నూతన పారిశ్రామిక సంబంధాల బిల్లు క్రింద మెడికల్- సేల్స్ రిప్రజెంటేటివ్స్‌ను గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. విజయవాడ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కోటగిరి రంగారావు నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టరును కేంద్ర పారిశ్రామిక సంబంధాల అధికారిని కలుసుకుని మెమొరాండంను సమర్పించింది.

25 ఏళ్ళక్రితం-నేడు

విశాలాంధ్ర

మంగళవారం,అక్టోబరు 7,1952

మైనర్ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమయ్యే సొమ్ము నెహ్రూకు అభ్యర్థన

అనంతపురం, అక్టోబరు 5

ఎగువ పెన్నారు, [illegible], భైరవానితిప్ప మున్నగు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల తక్షణ నిర్మాణానికి, వ్యవసాయదారులకు చౌకగా విద్యుచ్ఛక్తి సప్లయికి, వినియోగించేట్టు కేంద్రప్రభుత్వం మద్రాసు ప్రభుత్వానికి తగినంత ధనం యివ్వాలని ఈవేళ ప్రధాని నెహ్రూకు అనంతపురం ప్రజానాయకులు సమర్పించిన మెమొరాండంలో కోరారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం తెలుగుప్రజల జన్మహక్కు

విజయవాడ, అక్టోబరు 5

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం తెలుగు ప్రజల జన్మహక్కు. దీనిని నిరాకరించితే ఆంధ్ర జాతి సహించదు. కరువును పారద్రోలి, తెలుగుదేశం సుభిక్షం చేసేందుకు నందికొండ, సిద్ధేశ్వరం, గండికోట, పులిచింతల ప్రాజెక్టులు నిర్మించాలి.

గుంటూరు జిల్లాలో ఆంధ్ర మహాసభ నాయకుల పర్యటనలో నలుదిశలా మారుమ్రోగిన కంఠారావం యిదే.

కారుల సంక్షేమం పట్ల
ఎన చొరవ ఉత్సాహం

హైదరాబాద్ అక్టోబరు 3

రాష్ట్ర రంగస్థల వృత్తి కళాకారుల సర్వసభ్య సమావేశం అక్టోబరు 9వ తేదీన గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో జరుగుతుందని, సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి జమునా రమణారావు, శ్రీ ఉప్పల వెంకటరావు ఇక్కడ ప్రకటించారు.

కళాభవన్‌లో జరిగిన పత్రికా గోష్ఠిలో, సమాఖ్య సలహాదారు శ్రీ మామిడిపూడి ఆనందం కూడా పాల్గొన్నారు.

శ్రీమతి జమున మాట్లాడుతూ 'ఈ రంగస్థల నటులకు తనకు చేతనయినంత వరకు ఏమైనా సహాయం చేయాలన్న" సెంటిమెంట్"తో సినిమానటిగా తాను సంపాదించు కొన్న "పేరు ప్రతిష్ఠ"ల ఆధారంగా కృషి చేయాలని ఉత్సాహపడుతున్నా నన్నారు

తాను ఇటీవల ఈ సమాఖ్యకు అధ్యక్షురాలుగా ఎన్నికవడము, తన పర్యటనలో అనంతపురములో నివసించే 80 కుటుంబాల వృత్తి కళాకారుల అభ్యర్థనపై, జిల్లా కలెక్టర్ వద్దకు రాయబారం వెళ్ళానని, ఆయన సానుభూతితో చేసిన సిఫారసు ఆధారంగా, వారికి స్టేట్ బ్యాంక్ ద్వారా తలా 400/-ల ఋణం వస్తు రూపంలో మంజూరయిందని ఆమె తెలిపారు

సాంప్రదాయకమైన కళలను జీవనోపాధిగా స్వీకరించి, జీవితాలను వెళ్ళబుచ్చుతున్న ఈ "వృత్తి కళాకారుల పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యం మంజూరు: కరువు కాలంలోను ప్రదర్శనలుండవని వర్షాకాల సమయాలలో బ్యాంకులద్వారా ఋణ సహాయం ఇండ్ల స్థలాలు మంజూరుల కొరకు సమాఖ్య పాటుపడుతుందని వారు వివరించారు

ఇప్పటికే రెండువేలకు పైగా రాష్ట్ర సమాఖ్య సభ్యులుగా చేరారని, మరో వెయ్యి మంది రాష్ట్రంలో ఈ కోవకు చెందినవారుంటారని కార్యదర్శి శ్రీ ఉప్పల వెంకటరావు తెలిపారు.

సభ్యులందరూ పాల్గొనేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో సంవత్సరానికి 4 సర్వ సభ్య సమావేశాలు జరుప దలపెట్టామని అందులో భాగంగా మొదట సమావేశం అక్టోబరు 9వ తేదీన చిలకలూరిపేటలో జరుగుతుందని శ్రీ వెంకట్రావు తెలిపారు

ఆనాటి ఉదయం ప్రతినిధుల సమావేశం, సాయంత్రం సినీ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమాఖ్యకు 'నిధి' సేకరణ ప్రారంభిస్తామని వారు తెలిపారు.

"ప్రభుత్వాన్ని పండ్స్ ఇవ్వమని కోరటంలేదు, వీరి జీవితాలకు కొంచెం 'భద్రత" కలిగించే విధంగా వృద్ధాప్య పింఛను"లను ఇప్పించమని ప్రభుత్వాన్ని కోరుతున్నా మన్నారు శ్రీమతి జమున.

'మా సమాఖ్య నిర్వహణకు మా కళా ప్రదర్శనల ద్వారానే నిధుల సమకూర్చు కొంటా" మన్నారామె.

చిలకలూరిపేటలో జరిగే సర్వసభ్య సమావేశంలో 2 వేల మంది ప్రతినిధులు పాల్గొంటారని, అక్కడి పొగాకు వాణిజ్య ప్రముఖులు, కళాభిమాని శ్రీ మద్ది శేషగిరిరావు ప్రతినిధులకు ఉచిత భోజన సౌకర్యాలను సమకూర్చుతున్నారని, శ్రీ ఆర్. శాంతయ్య, శ్రీ ధూళిపాళ, శ్రీ కృష్ణయ్యల వంటి పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమాలకు ఉదారంగా సహకరిస్తూ తోడ్పడుతున్నారని శ్రీ వెంకట్రావు తెలిపారు.

ఇంతవరకు సమాఖ్యలో సభ్యులుగా చేరని కళాకారు లందరూ హైదరాబాద్‌లోని మలక్‌పేట ఇంటి నెం 16.10.30/1 లోని రాష్ట్ర కార్యాలయాన్ని సంప్రదించాలని శ్రీ వెంకటరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

—లక్ష్మణ్

ఉచితం!!

నెలకు రు. 5/- వాయిదా పద్ధతిని 4 బాండ్ సెల్ వరల్డ్ మాస్టర్ వాయిస్ ట్రాన్సిస్టర్ ఒకసంవత్సరం గ్యారంటీతో మీ యింటి దగ్గరకు వస్తుంది. ధర రు. 180/- ప్రతిపెట్టెతోను లైసెన్సు ఉచితం. నేడే ఆర్డరు చేయండి,

MAIL MASTER VOICE(VAV)
A/64/2. G. T. Karnal Road,
P.O. Panchavati, Delhi-33.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 6/డి ఎల్/1977కు

సవరణ నెం. 1

వరుస నెం.	పని పేరు	సుమారు పని విలువ	ఎర్నెస్టుమనీ
1.	మద్రాసు-కలకత్తా రోడ్డు జాతీయ రహదారి నెం. 5 కొరకు అల్లూరు రైల్వే స్టేషన్ వద్ద కి. మీ. 202/6.7 వద్ద యిపుడు ఉన్న లెవెల్ క్రాసింగు నెం. 139 కి బదులుగా 4 స్పాన్స్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణము	రు. 9,17,000	రు. 20,000

టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ 15-10-77 వరకు పొడిగించబడినది టెండర్లు అదేరోజున 15 30 గంటలకు తెరువబడును.

టెండరు పేపర్లు జారీ చేయుటకు ఆఖరు తేదీ స్వయంగా అయితే 13-10-77 వరకు, పోస్టుద్వారా అయితే 10-10-77 వరకు పొడిగించబడినది, ఇతర షరతులలో మార్పు లేదు.

డివిజనల్ ఇంజనీర్,
[illegible]/విజయవాడ.

P U B 276/77-78

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 10/డబ్ల్యు పి/77కు

సవరణ నెం. 1

పని వివరము, సుమారు విలువ, ఎర్నెస్టుమనీ డిపాజిట్ ఈ క్రింది విధముగా మార్చబడినవి.

వరుస నెం.	పని వివరము	సుమారు పని విలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్
1.	వ్యాగన్ వర్క్‌షాప్ ప్రాజెక్టు రాయనపాడులోని వ్యాగన్ వర్క్‌షాపు ప్రాజెక్టుకు సంబంధించి సింగిల్ స్టోరీడ్ క్వార్టర్స్ టైపు V. రెండు యూనిట్లు (ఒక్కొక్క యూనిట్ ఒక బ్లాక్ చొప్పున) నిర్మాణము (ఒక యూనిట్ మాత్రం)	రు. 80 000	రు. 2 000

ఇతర షరతులలో మార్పులేదు.

డివిజనల్ ఇంజనీర్ [ఐ],
వ్యాగన్ వర్క్‌షాప్ ప్రాజెక్టు,
విజయవాడ.

P U B 275/77-78

కమిషనర్ ఎండోమెంట్స్ డిపార్టుమెంట్
ఎ. పి. హైదరాబాదు వారి కార్యాలయము

నోటీసు దరఖాస్తు నెం. C 5/46752/77
తేదీ 8-9-77

1966 ఎ. పి. సి. & హెచ్. ఆర్. ఐ. చట్టం 17 సెక్షన్ 74 (1) క్రింద నోటీసు.

ఈ క్రింది షెడ్యూలులో పేర్కొనబడిన యం. 0.23 సెంట్ల భూమి శ్రీ కరపాటి అంకమ్మ దేవాలయము, పాతగుంటూరు, గుంటూరు తాలూకా, జిల్లాకు చెందినది అమ్ముటకు మేనేజింగ్ ట్రస్ట్ అనుమతిని కోరుచూ దరఖాస్తుచేసి ఉన్నారు. అభిలాషగల అభ్యర్థులు వారి అభ్యంతరాలు, సలహాలు ఉన్నటయితే వ్రాతమూలకంగా ఈ కార్యాలయమునకు 11-10-77 న గాని ఆలోపు గాని చేరునట్లు పంపగోరినను.

పై దానికి సంబంధించి కమిషనర్‌గారిచే రామకోటి, తిలక్‌రోడ్, హైదరాబాదులోని వారి కార్యాలయంలో 14-10 77 న సాయంత్రం 2 గంటలకు విచారణ జరుపబడును.

హాజరు కానట్లయితే ఎక్స్‌పార్టీ నిర్ణయం చేయబడును.

షెడ్యూలు:

ఎ) ప్రతిపాదించిన లావాదేవీ స్వభావం: అమ్మకం.
బి) ప్రతిపాదించబడిన లావాదేవీకి సంబంధించిన ఆస్తుల సర్వే నెంబరు, (స్థిరం మరియు ఆస్తులు మున్సిపల్ సరిహద్దులలో ఉన్నట్లయితే వార్డు నెంబరు, డోర్ నెంబరుతో సహా ఖచ్చితమైన వివరం.

గ్రామం, పట్టణం, జిల్లా పేరు	టి. సర్వే నెం.	విస్తీర్ణం	సరిహద్దులు
1. కొరిటిపాడు [గ్రామం] గుంటూరు తాలూకా మరియు జిల్లా	187/2	0 23	తూర్పు: మున్సిపల్ రోడ్డు పడమర: సుగ్గాని కాలవ ఉత్తరం: సుగ్గాని కాలవ దక్షిణం: రోడ్డు

సి) ప్రతిపాదించబడిన లావాదేవీకి సంబంధించి ఆస్తుల భూమిశిస్తు, సెస్సు, క్విట్ రెంటు, గ్రౌండు, ప్రాపర్టీ టాక్స్ మొదలగునవి.
డి) ప్రతిపాదించబడిన లావాదేవికి సంబంధించి తనఖాలేమైన ఉన్నట్లయితే:
ఇ) ప్రతిపాదిన మార్టిగేజి అయినట్లయితే ఎంత మొత్తానికిఆస్తుల మార్టిగేజ్ చేయబడరు
ఎఫ్) ప్రతిపాదన అమ్మకం లేక లీజ్ అయినటయితే ఆశిస్తున్న ధర లేక రెంటు చదరపు గజానికి రు 3/-

(కమీషనరుగారి ఉత్తర్వుతో)

(సం) పి వెంకటరంగం
పి ఎ టు కమీషనరు

ఈ నెల 8న సెకండరీ స్కూలు హెడ్‌మాస్టర్ల సదస్సు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 3

తమ సేవల స్కేలు పునరుద్ధరింపుకై ఆందోళన కార్యక్రమాన్ని రూపొందించటానికి రాష్ట్ర స్థాయి సెకండరీ స్కూల్స్ హెడ్ మాస్టర్ల సదస్సు యీ నెల 8వ తేదీన విజయవాడ కాకాని గిల్డుహాల్‌లో జరుగుతుంది

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యం ఆదినారాయణ కార్యదర్శి శ్రీ టి. వి. యస్. యస్. ప్రసాదరావులు పత్రికా గోష్ఠిలో యీ విషయాన్ని తెలిపారు.

రేడియో

శనివారం - అక్టోబరు 8
శక 1899 ఆశ్వయుజ 16

హైదరాబాదు—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం; 6.55 నల్గొండ జిల్లా సమాచారలేఖ, 7.15 సంగీత సుధ: ఎస్. సి. వనజా కోకిలం—గానం, 7 45 చిత్రసీమ, 8 30 పి. పురుషోత్తమశాస్త్రి. గానం, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11-45 చిత్రసీమ, 12-00 ప్రాథమిక పాఠశాలల టీచర్లకు, 1-00 చిత్రసీమ, 1.30 పి. పురుషోత్తమశాస్త్రి - గానం, 3.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 30 సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు, 8 00 చిత్రగీతసరళి, 8 15 సంగీత సాహిత్య సౌరభం 8 45 వచ్చింది శ్రావణి - సంగీత రూపకం నుండి పాటలు, 9 30 జాతీయ సంగీత కార్యక్రమం - ఎస్. రామనాథన్: గానం, 11.10 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచారలేఖ, 7.30 హిందీ పాఠం, 7.45 సంగ్రహం 8.30 దోమాడ చిట్టబ్బాయి నాదస్వరం, 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము II

12-00 శాస్త్రీయసంగీతం, 1.10 చిత్రతరంగిణి, 2-10 లలిత సంగీతం - వి.హెచ్. వి. సుబ్బారావు, 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 30 చిత్రతరంగిణి 8 00 యువవాణి 9 30 జాతీయ సంగీతకార్యక్రమం ఎస్. రామనాథన్: గానం, 11 10 ప్రసార సమాప్తి.

ధరల పెరుగుదలకు పేదప్రజల నిరసన

పలు కేంద్రాల్లో ప్రదర్శనలు; పికెటింగ్

భీమవరం, అక్టోబరు 4

అధికధరలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో కమ్యూనిస్టుపార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యాన రెండువేల మందితో ప్రజా ప్రదర్శన జరిగింది

ప్రదర్శనలో 200 రిక్షాలు కూడా పాల్గొన్నాయి

ప్రదర్శనకు శ్రీయుతుల కొడపాటి రెడ్డి నాయుడు, పీరవల్లి సత్యనారాయణ హైదర్ మొహిద్దీన్ ప్రకాశరావు వి. ఎ. రావు, యం. రాజా, యస్. జగ్గారావు, అప్పారావు యస్. వి రామపుల్లు, వి శ్రీరామమూర్తి, యస్. సాంబమూర్తి కె ఆదినారాయణ, పి. వెంకటరత్నం కె ఉమామహేశ్వరరావు వి సుబ్బరాజు, ఎ. సోమరాజు, శ్రీమతి యస్. [illegible] నాయకత్వం వహించారు.

ప్రదర్శన తాసిల్దారు కార్యాలయానికి చేరిన అనంతరం ప్రదర్శకుల తరఫున ఒక ప్రతినిధివర్గం తహశీల్దారును కలుసుకొని మెమోరాండం సమర్పించింది. మెమోరాండంలోని అంశాలను పై అధికారులకు తెలపగలనని తాసిల్దారు హామీ ఇచ్చారు

ప్రదర్శన అనంతరం జరిగిన బహిరంగ సభకు శ్రీ రెడ్డి నాయుడు అధ్యక్షత వహించారు

సభలో శ్రీయుతుల వి. యస్. రాజా, హైదర్ మొహిద్దీన్, పీరవల్లి సత్యనారాయణ ప్రసంగించారు

శ్రీ వి. ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

రేపల్లెలో 3 వరోజు పికెటింగ్

ధరల పెరుగుదలను అరికట్టాలని, ఇండ్ల స్థలాలు, బంజరుభూములకు పట్టాలనివ్వాలని కోరుతూ అక్టోబరు ఒకటవ తేదీ మూడవ రోజున గుంటూరు జిల్లా రేపల్లె తాసిల్దారు కార్యాలయం ముందు 100 మందితో పికెటింగ్ జరిగింది

"కొలిత తాలూకా పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి పట్టణ ప్రధాన వీధులగుండా సాగి తాలూకా కార్యాలయం వద్దకు చేరుకున్నారు.

ఈకార్యక్రమానికి శ్రీయుతుల శ్రీయం. వి. సుబ్బారావు, అబ్దుల్ జబ్బార్, మద్దాల వెంకటేశ్వరరావు, మెరాజ్ సాంబయ్య, షేక్ ఖాసిం. డి. వి [illegible]రావు, శ్రీమతి షేక్ లాలి నాయకత్వం వహించారు.

పికెటింగ్‌లో పాల్గొన్నవారి తరపున ఒక ప్రతినిధివర్గం తాసిల్దారును కలుసుకొని మెమోరాండం సమర్పించింది

అచ్చంపేటలో 600 మంది ప్రదర్శన

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటలో అధిక ధరలకు వ్యతిరేకంగా 600 మందితో ప్రదర్శన జరిగింది.

సెప్టెంబరు 28న జరిగిన ఈ ప్రదర్శనకు శ్రీయుతుల కాశయ్య, సత్యనారాయణ ఝూంగర్, టి బాలరాం, కె రామకృష్ణ నాయకత్వం వహించారు.

ప్రదర్శన పుర వీధులగుండా సాగి తాలూకా ఆఫీసుకు వెళ్ళి తహశీల్దారుకు మెమోరాండం సమర్పించారు.

అంతకుముందు తాలూకా పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది

తాలూకాలో పార్టీని పటిష్టపరచటం చేసేందుకు సమావేశంలో తగిన కార్యక్రమం తీసుకున్నారు.

అలంపూర్‌లో

మహబూబ్‌నగర్‌జిల్లా అలంపూర్ తాలూకా కమ్యూనిస్టు సమితి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన గతనెల 28వ తేదీన అలంపూర్‌లో తహశీల్దారు కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. ప్రభాకరరెడ్డి, శ్రీయుతుల వి. యల్. శర్మ, కె. వి. నరసింహారెడ్డి, ఎ. శేషయ్య, డి. రామకృష్ణయ్య, ఎ. రామయ్య తదితరులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు మెమోరాండం స్వీకరించిన తహశీల్దారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు

"యాడికి"లో ప్రదర్శన

అనంతపురంజిల్లా యాడికిలో గత నెల 30వ తేదీన చుట్టుపట్ల గ్రామాల నుండి వచ్చిన జనంతోపాటు స్థానికకమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఎర్రజెండాలు చేబూని ప్రదర్శన జరిపారు.

తర్వాత సాయంత్రం తాలూకా కమ్యూనిస్టుపార్టీనాయకులు శ్రీఎం. అశ్వర్థరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ వెంగమనాయుడు తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వి నారాయణస్వామి ప్రసంగించారు. ప్రస్తుతం దేశంలో నెలకొని వున్న పరిస్థితుల సమస్యల పరిష్కారానికై వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య పోరాటం జరపవలసిన ఆవశ్యకతను గూర్చి వివరించారు

తాడిపత్రిలో సభ

గత నెల 28న తాడిపత్రిలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభకు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు శ్రీ బి. పులారెడ్డి అధ్యక్షత వహించారు

జనతాపార్టీ అనుసరిస్తున్న తిరోగమన విధానాలు, రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులపైన తక్షణ సమస్యల పరిష్కారం కొరకై కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న ఉద్యమం గూర్చి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వి కె ఆదినారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వి వెంగమనాయుడు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. నారాయణస్వామి ప్రసంగించారు.

నాగర్ కర్నూలులో

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూలులో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన 700 మందితో ప్రజా ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనకు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. సుధాకరరెడ్డి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, శ్రీ యం లింగారెడ్డి తాలూకా పార్టీ నాయకులు శ్రీ కె. నాగయ్య, శ్రీ టి. బాలరాం నాయకత్వం వహించారు.

ప్రదర్శన పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి తాలూకా ఆఫీసును చేరుకున్నది అనంతరం ప్రదర్శకుల తరపున తహశీల్దార్‌కు మెమోరాండం సమర్పించబడింది.

కవాటం

[illegible] సభలో శ్రీ పి.
జరిగింది: ధరల పెరుగుదలకు, ప్రభుత్వ
నిరుద్యోగాన్ని నివారించలేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరా
టానికి పూనుకోవాలని ఉద్బోధించారు.

సభలు—సమావేశాలు

అనంతపురంజిల్లా ఉరవకొండ తాలూకా నిరుద్యోగుల సదస్సు అక్టోబరు 7వ తేదీన ఉరవకొండలో జరుగుతుంది.



వియస్ ఆర్ స్వామి సమర్పించు
12 వ వారం
ఇందిరామూవీస్
ఎదురీత
నిర్మాత శాఖమూరి రామచంద్రరావు
దర్శకత్వం వి మధుసూదనరావు
శ్రీకాంత్ పిక్చర్స్ విజయవాడ
MOULIS
శ్రీకాంత్ రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల మరియు విద్యుత్ శాఖ, నీటి పారుదల విభాగము, సూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయము ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు.

టెండరు నోటీసు నెం. 10/77/78 1956 ఎం తేదీ. 28-9-77

[1] యీ దిగువ పేర్కొనబడిన పనికి లంప్‌సమ్ ఫారములలో సీలువేసిన టెండర్లు రిజిష్టరు సివిల్ కంట్రాక్టర్లు, మరియు పేరుపొందిన వరముల నుండి యీ దిగువ సంతకము దారుచే ది. 3-11-77 సాయంత్రం 3 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రము 4 గంటలకు గుంటూరు సూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయములో తెరువబడును.

[illegible]	పని వివరము	[illegible]	[illegible] రూ.	[illegible] రూ.	[illegible] రూ.	[illegible]
1.	ప్రకాశంజిల్లా మార్కాపురం తాలూకా, వీరభద్రాపురం గ్రామమువద్ద బాలాజీతం క్రింద గండిపడ్డ గండిచెరువును పునరుద్ధరించుటకు	మొదటి తరగతి	37500/-	25000/-	18 నెలలు	55/-

[2] టెండరు డాక్యుమెంట్లు కొరకు దరఖాస్తులు, యీ కార్యాలయములో 22-10-'77 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయము 10-30 గం. నుండి సాయంత్రము 5 గంటల వరకు తీసుకొనబడును. సదరు తేదీ తరువాత చేరు దరఖాస్తులు అంగీకరింపబడవు దరఖాస్తు దారులు సదరు దరఖాస్తుతో పాటు తాము రిజిష్టరు కాంట్రాక్టరునని తెల్పు నకలు, జతపర్చవలెను, లేని టెండర్లు షెడ్యూళ్ళు యివ్వబడవు. సరైన చలానా లేకుండా యిచ్చిన దరఖాస్తులు అంగీకరింపబడవు.

[3] టెండరు షెడ్యూల్సు, సూపరింటెండింగు యింజనీరు, ఇరిగేషన్ సర్కిల్ గుంటూరు వారి కార్యాలయమందు 26-10-77 నుండి 28-10-77 వరకు ఆఫీసు పనిచేయు కాలము దినములలో ఉదయం 10-30 గం. నుండి సాయంత్రం 5 గంటల వరకు యివ్వబడును.

[4] టెండరు షెడ్యూల్సు ఖరీదు 882 క్యాష్ రెమిటెన్సెస్ పి డబ్ల్యు డి రెమిటెన్సెస్ III అదర్ రెమిటెన్సెస్ టు ది క్రెడిట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు, స్పెషల్ యిరిగేషన్ డివిజన్ మార్కాపురం వారి పేర సబ్ ట్రెజరీలో చెల్లించి సదరు చలానాను టెండరు షెడ్యూల్సు కొరకు పెట్టుకొను దరఖాస్తునకు జతపర్చవలెను టెండరు షెడ్యూల్సు స్వయముగా కాని, లేదా అధికారము పొందిన ఏజెంటు ద్వారా గాని పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు ఖరీదు ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు టెండరు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపబడవు.

[5] ఏటి కారణము తెలుపకుండా ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లనయిననూ, ఏదకనంబైనను, నిరాకరించుటకు, సూపరింటెండింగు యింజనీరు యిరిగేషన్ సర్కిల్ గుంటూరు వారికి సంపూర్ణాధికారము కలదు.

[6] యితర వివరములకు సూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయమునందు ఆఫీసు పనిచేయు దినములలో తెలుసుకొనవలెను.

సం. ఎ. కె. రాజు,
సూపరింటెండింగు యింజనీర్,
ఇరిగేషన్ సర్కిల్,
గుంటూరు



మేము సత్యహరిశ్చంద్రులం కాదు!
పోవయ్యా! నేము గీము అంటూ సత్యహరిశ్చంద్రుడిలా కబుర్లు చెబుతున్నావ్!
మేము సత్యహరిశ్చంద్రులం కాదుసార్, మీ సొమ్ముకోసం మిమ్ములను మాచుట్టూ తిప్పుకోడానికి, మేము వున్నా పోయినా వైశ్యా బ్యాంకువారు మీ సొమ్ము పువ్వుల్లోపెట్టి ఇచ్చేస్తారు!

మీ సొమ్ముకు బోనస్‌తో సహా వైశ్యాబ్యాంకు వారి ఫిక్సెడ్ డిపాజిట్ రశీదు యిచ్చే

"విజయ" గ్రూపులో చేరండి.

విజయవాడ సేవింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రకాశంరోడ్డు, విజయవాడ-520 002.

రేపే విడుదల!

ఈదిగువకేంద్రములలో ఉదయంఆటతోప్రారంభం!

విజయవాడ	....	శ్రీ జైహింద్ టాకీస్
విజయవాడ	....	మారుతీ సినిమా
గుంటూరు	....	శేష్‌మహల్
విజయనగరం	....	న్యూపూర్ణా థియేటర్
విశాఖపట్టణం	....	దసపల్లా చిత్రాలయ
కాకినాడ	....	విజయా టాకీస్
రాజమండ్రి	....	విజయా టాకీస్
ఏలూరు	....	శ్రీపాండురంగాపిక్చర్‌ప్యాలెస్
భీమవరం	....	గోవర్ధన్ పిక్చర్‌ప్యాలెస్
మచిలీపట్టణం	....	V. H. లక్ష్మీటాకీస్
గుడివాడ	....	గంగామహల్
తెనాలి	....	గెయిటీ థియేటర్
ఒంగోలు	....	రామకృష్ణడీలక్స్‌థియేటర్
శ్రీకాకుళం	....	రామకృష్ణా

★ ★ ★

అనంతపూర్	....	గౌరి సినీకాంప్లెక్సు
కడప	....	లక్ష్మీరంగా
కర్నూలు	....	విక్టరీ
చిత్తూరు	....	ప్రతాప్
ప్రొద్దుటూరు	....	సాయిబాబాపిక్చర్‌ప్యాలెస్

★ ★ ★

హైదరాబాద్	....	సాగర్
హైదరాబాద్	....	అప్సర
హైదరాబాద్	....	సుదర్శన్ (10-10-77 నుండి ఉదయంఆటలు మాత్రమే)
సికింద్రాబాద్	....	అంజలి
వరంగల్	....	లక్ష్మీటాకీస్

నెల్లూరు - అతి త్వరలో



నేడే
విడుదల!
ఉదయం ఆటతో

కథ
బి.యన్.రెడ్డి M.S.,(U.S.A.)
శ్రీమతి ఎ.రాజరాజేశ్వరి B.Sc.,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే
"ఉత్తమ కథా చిత్రం"గా
ప్రథమ బహుమతి పొందిన

నిర్మాత:
వాస్తుశిల్పి
బి.యన్.రెడ్డి M S.(U.S.A)
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:
ఎ.ఆనందమోహన్ B Com.,LL.B.)

రచన: జంధ్యాల ఫొటోగ్రఫీ: మోహనకృష్ణ
సంగీతం: సత్యం కూర్పు బాబు

నైజాం: ఎస్.ఎన్.వి.పి.
సీడెడ్: బలరామ్ పిక్చర్స్
మైసూరు: మయూరా మూవీస్

ఆదిరాజా ప్రొడక్షన్స్
పెళ్ళి కాని పెళ్ళి కలర్

LAKSHMI PUBS

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్



నేడే విడుదల!
ఉదయం గం.11-30ని.ల. ఆటతో

దాసరి నారాయణరావు

లక్ష్మీ జ్యోతి ఫిలింస్
చిల్లరకొట్టు
చిట్టెమ్మ ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత ఆర్.యస్.రాజు
కథ-మాటలు దాసం గోపాలకృష్ణ సంగీతం రమేష్ నాయుడు
కెమెరా: కె.ఎస్.మణి కళ: భాస్కరరాజు కూర్పు: కె.బాలు

ఆంధ్ర తారకరామ
సీడెడ్ నవభారత్
నైజాం శ్రీ తారకరామ

THARAKARAMA

హక్కుదారులు: తూర్పుగోదావరి జిల్లాకు: ప్రభాత్ ఫిలింస్—విజయవాడ; పశ్చిమ గోదావరి జిల్లా: సుబ్రహ్మణ్యేశ్వర ఫిలింస్—అత్తిలి, గుంటూరు జిల్లా: శ్రీమతి ఎ. రాజరాజేశ్వరి - విజయవాడ; నెల్లూరు జిల్లా: ి ఊస సూర్యప్రకాశరావు – ఒంగోలు.

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్, టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ. 520004, R. No. 3118/57.